# కరీంనగర్ వార్త

శనివారం 21, జనవరి 2023 | 16 పేజీలు




## వార్త క్యాలెండర్ అవిష్కరణ



16లో...

# నిరీక్షణకు తెర



టీచర్ల బదిలీలు, పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్

సీనియారిటీ వివరాలు సేకరిస్తున్న విద్యాశాఖ

సర్కార్ గైడ్‌లైన్స్‌పై టీచర్ల ఉత్కంఠ

నేడో, రేపో వెలువడనున్న షెడ్యూల్

2లో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** టీచర్ల బదిలీలు, పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏడున్నర సంవత్సరాల తరువాత ప్రమోషన్లు, నాలుగున్నరేళ్ల తరువాత బదిలీలు చేసేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో టీచర్లు ఆశల పల్లకిలో తేలిపోతున్నారు. మరోవైపు విద్యాశాఖ సీనియారిటీ వివరాలను సేకరిస్తుంది. బదిలీలు, పదోన్నతులకు ప్రభుత్వం గైడ్‌లైన్స్‌పై టీచర్లు ఎంతో ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు నేడో, రేపో బదిలీలు, పదోన్నతులపై షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో విధివిధానాల రూపకల్పనలో విద్యాశాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. బదిలీలు, పదోన్నతులు ఎలా ఉండనున్నాయి? ఏఏ నిబంధనలు ఎవరికి వర్తించనున్నాయనే ఉత్కంఠ ఉపాధ్యాయ వర్గాల్లో నెలకొంది.

## జాతీయ ఓటరు దినోత్సవంను
# ఘనంగా నిర్వహించాలి

2వ పేజీలో...




15 రోజుల్లో పిఎస్ఈ ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్

100 శాతం పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

పట్టణ ప్రాంతంలో ఓటర్,ఆధార్ అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ

నూతన ఓటర్లకు ఓటరు ఐడి కార్డులు పంపిణీ

జాతీయ ఓటరు దినోత్సవం, ఓటర్‌కార్డు, జాబితా తదితర అంశాలపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎన్నికల ప్రధాన అధికారి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీస్) ఎంట్రీలు 100 శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో జాతీయ ఓటర్ దినోత్సవం,పిఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ,ఓటర్ ఎపిక్ కార్డుల జారీ,ఓటర్ ఐడిలతో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## ప్రజలందరూ కంటి వెలుగును
# సద్వినియోగం చేసుకోవాలి

౨శ్రీ



## జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు
# ఎంపికైన హన్మాజీపేట చిన్నారి

అభినందించిన జిల్లా కలెక్టర్

**వేములవాడ, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను వెలికితీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, శాస్త్ర సాంకేతిక మండలి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి ఏటా దేశంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఇన్‌స్పైర్ మానక్ పేరిట అవార్డులు అందిస్తున్నాయి.



2లో..

# జాతీయ ఓటరు దినోత్సవంను ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ జి.రవి హాజరైనారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25న " మై భారత్ హూ" అనే పేరుతో రూపొందించిన సాంగ్‌ను మధ్యాహ్నం 01.00 గంటలకు ఆవిష్కరించనుందని,ఆ సాంగ్‌ను గ్రామ పంచాయతీల్లో,బూతు స్థాయిలో అందరికి వినిపించాలని అన్నారు.అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించాలని,80 సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్‌లను,నూతన ఓటర్‌లను సన్మానించుకోవాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు.ఎన్నికల కమిషన్ అందించే ఓటరు ప్రధాన పాటను స్థానిక కేబుల్ చానెల్లలో,సినిమా థియేటర్స్‌లో ప్రదర్శించాలని సూచించారు.ఈ సంవత్సరం ఓటరు దినోత్సవం యొక్క థీమ్ నథింగ్ లైక్ ఓటింగ్,ఐ ఓట్ ఫర్ ష్యూర్ అని దీని ప్రకారం ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో,మున్సిపాలిటీలో సైతం ఓటరు దినోత్సవం వేడుకులను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ లింకేజీ అనుసంధానం ప్రశంసనీయంగా ఉన్నదని,అర్బన్ ప్రాంతంలో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజి ఎక్కువగా చేయాలని అధికారులను ఆయన సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రూ.35వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న రూ.12 లక్షల పిఎస్‌ఈ ఎంట్రీలను బూత్



స్థాయి అధికారులు 100 శాతం రాబోయే 15 రోజుల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని,దానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ,విజయవంతం అయ్యే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.జిల్లాలో నూతనంగా ఓటరు నమోదు చేసిన అభ్యర్థులను ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు చేరే విధంగా జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి జి.రవి మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ అనుసంధాన ప్రక్రియను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.కొత్త ఎపిక్ కార్డులు వచ్చాయని,వీటిని పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డివో మాధురి,కోరుట్ల ఆర్డీవో వినోద్ కుమార్,డిఆర్‌డివో లక్ష్మినారాయణ,తహశీల్దార్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు ఎంపికైన హన్మాజీపేట చిన్నారి



మొదటి పేజీ తరువాయి...

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జంకె శ్రీనిధి బోండాం తయారీ మేషిన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, సైన్స్ టీచర్ కిషన్‌ల సహాయంతో రూపొందించింది. ఈ నెల 9, 10, 11 రోజు నిర్మల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న శ్రీనిధి తన ఆవిష్కరణను ప్రదర్శించి, జాతీయ స్థాయిలో నిర్వహించే ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో సుమారు 300 మంది పోటీపడగా 16 మంది మాత్రమే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ నుండి పాల్గొనడానికి ఎంపికయ్యారు. అందులో మన జిల్లా నుండి మాత్రమే ముగ్గురు విద్యార్థులు తమ ఆవిష్కరణలతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం విశేషం. శుక్రవారం హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శ్రీనిధి తయారు చేసిన బోండాం మేకింగ్ ఆవిష్కరణ గురించి ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులను బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ఇన్‌స్పైర్ మానక్ వైజ్ఞానిక ప్రదర్శన ఉద్దేశ్యమని, పాఠశాల విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను రేకెత్తించి వారిని పరిశోధన వైపు మళ్లించాలని ఈ పోటీలను నిర్వహిస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనిధికి జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొని విజేతగా నిలవాలని కలెక్టర్ ఆకాక్షించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ మంద మకరంద్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్‌ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్,ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ హాజరై వైద్య శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎల్‌ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల స్నేహలత-ఈశ్వర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య సేవల కోసం తరలివచ్చారన్నారు.మొత్తం 1378 మందికి వైద్య సేవలు అందించగా,ఇందులో 470 మందికి రోగ నిరోధక పరీక్షలు,113 మందికి ఎక్స్‌రేలు,76 మందికి ఈసిజీ పరీక్షలు చేయనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకరయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,వైస్ చైర్మన్ లింగారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ గందె వెంకట మాధవరావు,మండల యూత్ అధ్యక్షుడు రవిందర్,వైస్ చైర్మన్ రాజేంధర్,గ్రామ సర్పంచ్ కందుకూరి పద్మ-రవీంధర్,పార్టీ అధ్యక్షులు రమేష్,జెడ్పి కో ఆప్షన్ షేక్ అంజద్,ఎంపిటిసి మహబూబ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు తొట్ల లక్ష్మిరాజం,మండల కోఆప్షన్ మహమూద్ అలీ,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తాండ్ర స్వామి,రైతుబంధు సమితి సభ్యులు కనుకయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఆర్‌ఎంపి వైద్యులు,ఆశ కార్యకర్తలు,స్థానిక వైద్య సిబ్బందితో పాటు హాస్పిటల్ నుండి వచ్చిన వైద్యులు,ఎల్‌ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు సేవలను అందించారు.






# నిరీక్షణకు తెర

మొదటి పేజీ తరువాయి...

పాత విధానంతోనే ప్రక్రియ కొనసాగనుందా? 317 జీవో అమలు కొత్త జిల్లాలకు క్యాడర్ స్ట్రెంత్ బదిలీల ప్రక్రియపై ఏమైనా ప్రభావం చూపుతుందా అనే చర్చ జోరుగా సాగుతోంది. టీచర్ల పదోన న్నతులకు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లుగా, ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందుతారు. స్కూల్ అసిస్టెంట్లు పదోన్నతులు జిల్లా వారీగా, ప్రధానోపాధ్యాయులు మల్టీజోన్ వారీగా ఉ ండనున్నట్లు తెలుస్తోంది. ఎస్‌జిటిలు డిఎస్సీలో సాధించిన మెరిట్, రోస్టర్ విధానాలను ప్రమోషన్లకు ప్రామాణికంగా తీసుకుంటారు. యాజమాన్యాలు(ప్రభుత్వ, స్థానిక సంస్థల) వారీగా ప్రక్రియ కొనసాగనుంది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఆయా రిజర్వేషన్లను అనుగుణంగా 15.7 శాతం జిల్లాలో భర్తీ అయే ్యలా చూస్తారు. ప్రమోషన్ల భర్తీలో మంజూరు చేసిన ఉద్యోగాల్లో 70 శాతం ప్రమోషన్లతో మరో 30 శాతం నియామకాల ద్వారా చేపట్టనున్నారు. బదిలీ విషయానికి వస్తే ప్రస్తుతం పనిచేస్తున్న చోట 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి వర్తింపజేస్తారు. పోస్టులు కేటాయించే క్రమంలో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రధానోపాధ్యాయులకు మాత్రం ఐదేళ్లు ఒకే దగ్గర విధులు నిర్వర్తించిన వారికి బదిలీ వర్తించనుంది. ప్రస్తుతం టీచర్ల చర్చంతా 317 జీవో చుట్టే సాగుతుంది. గతంలో ఉన్నట్లే విధి విధానాలు ఉంటాయా? ఇటీవల చేపట్టిన క్యాడర్ స్ట్రెంత్ బదిలీల్లో స్థాన చలనం జరిగిన వారిపై ప్రభావం ఉండనుందా? అనే సందేహాలు ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా సాగుతున్నాయి. తాజాగా చేపట్టనున్న బదిలీలో భాగంగా సీనియారిటీ విషయంలో పలువురు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. తమకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలతో పలువురు విజ్ఞప్తులు చేయనున్నట్లు సమాచారం.

# ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

మొదటి పేజీ తరువాయి...



**పాలకుర్తి, ప్రభాతవార్త** కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ప్రతీ వ్యక్తికి చూపు అనేది ముఖ్యం కాబట్టి అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. మండలంలోని బసంతనగర్, పుట్నూరు గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాలను ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బసంతనగర్‌లోని వర్కర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని పరిశీలించిన అనంతరం కార్యక్రమానికి హాజరై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా వంద రోజుల్లో కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, బసంతనగర్‌లో ఉన్న 4920 మంది జనాభా కోసం ఫిబ్రవరి 10వ తారీఖు వరకు 16 రోజుల పాటు కంటి వెలుగు శిబిరం నడుస్తుందని అన్నారు. గ్రామస్తులు తమ ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజలకు అందించే ఆహ్వాన పత్రికల్లో హాజరయ్యే వివరాలను అధికారులు సూచించాలని ఆమె ఆదేశించారు. అందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన మేరకు కళ్ల అద్దాలు ఇవ్వడం జరుగుతుందని, అవసరమైన వారిని ఆపరేషన్ల కోసం గుర్తించడం జరుగుతుందని అన్నారు. క్యాంప్‌లకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంచినీరు, అలాగే కూర్చునేందుకు సరైన వసతులను కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ కూడా ఈ కంటి పరీక్షలను చేయించుకోవాలని కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ కోరారు. బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావును కలెక్టర్ సంగీత సత్యనారాయణ గ్రామంలోని ప్రతీ ఒక్కరూ ఈ కంటి శిబిరానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామంలో దండోరా వేయించాలని సూచించారు. అనంతరం ఆమె పుట్నూర్ శిబిరాన్ని సందర్శించారు. ఈ గ్రామంలో ఉన్నటువంటి 2060 మందికి ఆరు రోజుల పాటు క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే గుడి పల్లిలో ఉన్నటువంటి 697 మంది జనాభాకు మూడు రోజుల పాటు స్థానిక ప్రైమరీ పాఠశాలలో క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆమె జిడినగర్ గ్రామ పంచాయతీ, బసంతనగర్‌లో నిర్మాణంలో ఉన్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. ఫిబ్రవరి కల్లా మన ఊరు మన బడి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమె మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ లత, జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, ఎఇ పంచాయతీ రాజ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ముత్యం సంతోష్, పంచాయతీ సెక్రటరీలు నరేష్, శ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచిగా తెలంగాణ పథకాలు

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. అంధత్వ రహిత తెలంగాణ కోసం సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బృహత్తర కార్యక్రమం కంటి వెలుగు అని ఆయన అన్నారు. శుక్రవారం 19వ డివిజన్‌లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణలో కంటి సమస్యలతో బాధ పడుతున్న వారికోసం ప్రత్యేకంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమాన్ని తమ రాష్ట్రాల్లో సైతం చేపడుతామని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఖమ్మంలో అంటూ ఎంతో కీర్తించా రని అన్నారు. దేశ మంతా సిఎం కెసిఆర్ పాలన కోరు కుంటు న్నారని, రానున్న రోజుల్లో సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో సైతం రాణించాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజ లందరూ సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్ర మంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు, నాయకులు తాళ్ల రాజయ్య, పోయిల సంపత్, రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

## వృత్తి విద్య కోర్సుల శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రేమేడియేషన్ మేషర్స్ కింద సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో ప్రబావిత గ్రామమైన పెంచికల్‌పేట్, న్యూమారేడుపాక, పెద్దంపేట్, ఉప్పట్ల కేసారం, వెంకట్రావ్‌పల్లి, వీర్లపల్లి, జల్లారం, సింగిరెడ్డి పల్లి, వకీలుపల్లి గ్రామాల మహిళలకు ఉచిత టైలరింగ్, మగ్గం ఫ్యాషన్, బ్యూటిషియన్, జూట్ బ్యాగ్స్ తయారీలో శిక్షణ, నిరుద్యోగ యువతకు ఎలక్ట్రికల్, వైన్డింగ్ మెకానికల్, మొబైల్ రిపేరింగ్‌లో ఆసక్తి కలవారు కోర్సులు నేర్చుకునేందుకు సంబంధిత గ్రామాల మహిళల, నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కోర్సుల కోసం దరఖాస్తు కోరడం జరిగిందని, అనుకున్న విధంగా దరఖాస్తులు రాని కారణంగా మరొక్క మారు అవకాశం కల్పిస్తూ ఈ నెల 23 సోమవారం లోగా ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. అదేవిధంగా ఉచిత మోటార్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం కోసం డ్రైవింగ్ ఇన్సిట్యూట్‌ల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన మరో ప్రకటనలో తెలిపారు. ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న డ్రైవింగ్ ఇన్సిట్యూట్ వారు ఈ నెల 23 సోమవారం లోగా ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదించాలని తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని కల్లూర్ గ్రామంలోని రహదారిపై అక్రమంగా తరలిస్తున్న 40క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు కోరుట్ల ఎస్సై సతీష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం రేషన్ బియ్యం తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేపట్టగా, కల్లూర్‌లో రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యం తరలిస్తున్న పేర్ల వెంకటస్వామి, డ్రైవర్ రమేష్‌లపై కేసు నమోదు చేసుకొని, వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలంతా కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సిఎం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో రెండవ విడత కొనసాగుతూ కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించారు. కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించారు. కంటి వెలుగు శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఏసిపి సైతం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆయన వెంట రూరల్ సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, సర్పంచ్ నీల కుమార్ లు ఉన్నారు.

## వకీలుపల్లి గని డ్యామ్‌లను పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వకీలుపల్లి గని, ఓసిపి 1ల మధ్య గల డ్యామ్‌లను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. డ్యామ్‌లను పరిశీలించి రక్షణ పరమైన సూచనలు చేశారు. కంటిన్యూస్ మైనర్ సెక్షన్‌లో సాధిస్తున్న బొగ్గు ఉత్పత్తి, ఉద్పాదకతను మైన్ ప్లాన్ ద్వారా పరిశీలించారు. గనిలోనికి దిగి కలిసి గత కొన్ని రోజుల క్రితం ప్రారంభమైన సిఓ2 ప్లాంట్‌ను, కంటిన్యూస్ మైనర్ సెక్షన్ పరిసరాలను తనిఖీ చేశారు. ప్రమాదాలు జరగకుండా రక్షణతో ఈ సంవత్సరం నిర్దేశించిన బొగ్గు లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ బి.చంద్రశేకర్, డివై ఎస్ఎస్ఓ ఎండి.అఫ్సర్ పాషా తదితరులున్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధీగా నిలుస్తున్నది వార్త ప్రతిక

### -- వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్ధార్, ఎంపిడివో

ఓదెల, ప్రభాత వార్త:



సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి సమస్యలను వెలికి తీసి నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ, అవినీతిపై సమర శంఖం పూరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్త పత్రిక పనిచేస్తున్నదని తహశీల్ధార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య లు పేర్కొన్నారు. శుక్రవారం వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఓదెల మండలం తహశీల్ధార్ కార్యాలయంలో వార్త దినపత్రిక విలేఖరి చెరుకు శంకరయ్య ఆధ్వర్యంలో వార్త జాతీయ దిన పత్రిక 2023 క్యాలెండర్‌ను తహశీల్ధార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య తో పాటు రాజకీయ నాయకులు, అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమాజంలోని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి మధ్య వారధీగా వార్త పత్రిక పనిచేస్తుందని నిజాలను నిర్భయంగా రాస్తూ ఎక్కువ ప్రజాదరణ పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్ధార్ అనిల్ కుమార్, ఎంపివో వాజీద్, ఆర్ఐ రాజేందర్, మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్న స్వామి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, రూపురెడ్డి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాను ఉదయం 7 గంటల నుండి 10గంటల వరకు నిలిపివేయ బడుతుందని ట్రాన్స్‌కో ఏఇ మల్లయ్య తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు వారికి కలుగుతున్న అంతరాయాన్ని మన్నించి సహకరించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

### - సమ్మెకు సంపూర్ణ మద్దతు

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్ల న్యాయమైన డిమాండ్ కోసం చేస్తున్న సమ్మెకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపెల్లి తిరుపతి మద్దతు పలికారు. శనివారం వారు సమ్మెచేస్తున్న శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లతో సమానంగా విదులు నిర్వహిస్తున్న అద్దెబస్సు డ్రైవర్లకు ఆర్టీసీ డ్రైవర్లతో పాటు సమానంగా వేతనం ఇవ్వాలని వారికి వైద్యసౌకర్యం కల్పించాలని బస్సుపాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. సంవత్సరానికి ఒకనెల వేతనం బోనస్‌గా ఇవ్వాలని, మూడు జతల యూనిఫాంలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైన వీరి సమ్మె విషయంలో ఆర్టీసీ యాజమాన్యం చొరవ చూపాలని ఆయన కోరారు.

## బావిలో పడి లారీ డ్రైవర్ మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



లారీలో ఇసుక నింపుకోవడానికి వచ్చిన మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం జలగడ్డ తండాకు చెందిన డ్రైవర్ కిషన్ (60) కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల ఇసుక క్వారీ సమీప బావిలో పడి గురువారం మృతి చెందారు. పోలీసులు, కిషన్ తనయుడు సురేష్ కథనం ప్రకారం.... ఇసుకను తీసుకెళ్ళడానికి కిషన్ షాద్ నగర్ నుంచి బుధవారం లారీ తీసుకుని తనుగుల ఇసుక క్వారీకి వచ్చారు. మధ్యాహ్నం ఆయన మృత దేహం క్వారీ సమీపంలోని బావిలో పడి ఉండడంతో తోటి డ్రైవర్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. శుక్రవారం మృతుడి కుమారుడు మాట్లాడుతూ... తన తండ్రి మృతి చెందడానికి ఇసుక క్వారీ యాజమాన్యమే కారణమని తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని బోరున విలపించాడు. ఇసుక క్వారీలో డ్రైవర్లను బెదిరిస్తూ యాజమాన్యం అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుందని ఇదేంటని ప్రశ్నిస్తే ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదని, గతంలో ఒకసారి ఇసుక క్వారీ యజమాన్యానికి తన తండ్రికి గొడవ జరిగిందని దీనిపై అధికారులు స్పందించి క్వారీలోని సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని మృతుని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నెల 24, 25 తేదీల్లో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 24, 25న రెండు రోజుల పాటు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10.30గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 24న 3వ, 5వ, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన, అలాగే జనవరి 25న జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన 1, 2, 4, 7వ స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

# ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఉపాధ్యాయులు హాజరు

**- నేటి నుంచి భోపాల్‌లో ప్రారంభం - డిఇఓ డి.మాధవి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు జిల్లా నుంచి డిఎస్ఓతోపాటు మరో ఉపాధ్యాయుడు హాజరవుతున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకుర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాలలో భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బి.రవినందన్



రావుతోపాటు రామగిరి మండలం వాణి ఉన్నత పాఠవాల ఫిజిక్స్ టీచర్ డి.కౌండిన్యలు ఎంపికైట్లే ఈ మేరకు ఐఐఎస్ఎఫ్ నుంచి వారిరువురికి ఆహ్వానాలు అందినట్లు డిఇఓ పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు పేరెన్నికగల మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణం భోపాల్‌లో నాలుగు రోజుల పాటు నిర్వహించే 8వ ఐఐఎస్ఎఫ్‌లో వీరు పాల్గొనున్నారు. ఆటలు–బొమ్మలు ద్వారా విజ్ఞాన శాస్త్రం, ఎగ్జిబిషన్ స్టాల్‌లో డి.కౌండిన్య తన ప్రదర్శినివ్వనున్నారు. అలాగే మేంటరింగ్ అండ్ కౌన్సెలింగ్ విభాగంలో జిల్లా సైన్స్ అధికారి పాల్గొన నున్నట్లు డిఇఓ పేర్కొన్నారు. డిఇఓతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.మాధురి, ఖయ్యూం, సమగ్ర శిక్ష సమన్వ యకర్తలు అనురాధ, ఐ.విజయ్ కుమార్, జె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎ.రాజయ్య, మణి, వి.శ్రీనివాస్, కె.సుజాత, వన, విజయలక్ష్మి అభినందనలు తెలిపారు.

## రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనిలో ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి భూమిపూజ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనిలో సింగరేణి నిదులు రూ.88లక్షలతో నిర్మించే ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి శనివారం సర్పంచ్ కనవేన శ్రీనివాస్ బూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆర్అండ్ఆర్ కాలనిలో నూతనంగా ఫంక్షన్‌హాల్ నిర్మాణం కావటంతో ఈ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇక్కడ పంక్షన్‌హాల్ త్వరగా పూర్తి అయ్యేవిధంగా సింగరేణి అధికారులు చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంల ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డుసభ్యులు అషాడపు సురేశ్, కొల్లూరి బాగ్య,వడ్లకొండ సునిత, సివిల్ ఇంజనీర్ రవీందర్, కాంట్రాక్టర్ మహేశ్వర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏసిడి పేరిట వచ్చిన విద్యుత్ బిల్లులను రద్దు చేయాలి

**- బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎసిడి చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపుతూ పెద్ద మొత్తంలో చార్జీలు వసూలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఎసిడి చార్జీలను రద్దు చేసి విద్యుత్ వినియోగదారులకు అండగా నిలువాలని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఎసిడి చార్జీల పేరుతో ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ వినియోగదారుల నుండి బిల్లులు వసూలు చేయడం సరికాదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సామాన్య మద్యతరగతి ప్రజల రక్తం తాగుతుందని అన్నారు. వెంటనే రద్దు చేయకుంటే అందోళన చేస్తామని హెచ్చరించారు.

## నేత్రదాత సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం భీమరపల్లి (కొమిరె) గ్రామ నివాసి నేత్రదాత జీడి మధునయ్య సంస్మరణ సభను డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులకు అవయవ, శరీర, నేత్ర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు జీడి సదయ్య, స్వరూప కూతర్లు రమ, రజిత, మనుమలు నవీన్, ప్రవీణ్, దిలీప్‌లకు కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్, సభ్యులు డాక్టర్ వేణు, నిఖిల్, నవీన్, సంతోష్, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మాట్ల సరిత రవి మెమెంటో అందజేసి ధన్యవాదాలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ నేత్ర, అవయవ, శరీర దానాలపై చేస్తున్న కృషిని అభినందించారు.

## అక్షయ పాఠశాలలో అంతర్గత క్రీడా పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల అంతర్గత క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులను విద్యతోపాటు క్రీడా రంగంలో తీర్చి దిద్దాలనే సంకల్పంతో ఈ అంతర్గత క్రీడా పోటీలను పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోకో, రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులకు రిపబ్లిక్‌డే సందర్భంగా బహుమతులను అందజేస్తామని తెలిపారు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చి దిద్దడమే లక్ష్యంగా తమ విద్యా సంస్థ సేవలను అందిస్తుందని అన్నారు.

## రెండో రోజు కంటి వెలుగులో 142మందికి టెస్టులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ రెండో విడత కంటివెలుగు వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రాల్లో తమ సమస్యలను చూపించుకోవాలని వైద్యాధికారి నిస్సి క్రిస్టినా అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 142 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 31 మందికి కళ్ళద్దాలను అందజేసినట్లు తెలిపారు. కేంద్రాన్ని డాక్టర్ సబిహ క్వాలిటీ అధికారి తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ మందుల పంపిణీ పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి బూర్ల సింధుజ,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపిఓ అనిల్‌రెడ్డిలతో పాటు వైద్యసిబ్బంది,కార్యదర్శి సౌమ్య పాల్గొన్నారు.

## ఆవునూరు గ్రామపంచాయతీలో విచారణ జరిపిన అధికారులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని ఆవునూరు గ్రామంలో గ్రామ సభలు నిర్వహించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు విచారణ చేపట్టారు. ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీలో విచారణ జరిపిన అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తదుపరి పై అధికారులు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.




## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

మంథని రూరల్ - ప్రభాతవార్త

విద్యుత్ పంపిణీ సంస్థల ద్వార ఎసిడి కరెంటు ఛార్జీల పేరుతో ఆర్థిక దోపిడికి గురిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విదానానికి నిరసనగా నేడు శనివారం మంథని పట్టణంలోని ఎన్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ ఇంఛార్జీ శశిభూషణ్‌కాచే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ముఖ్యఅథితిగా హజరు అవుతారని వారు తెలిపారు. ఈ ధర్నాను డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## భాదిత కుటుంబాలను పరామార్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని పలుగ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెలే య శ్రీధర్‌బాబు పరామార్శించారు. మండలంలోకి కాకర్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మెండె రాజయ్య తల్లి మెండె మల్లమ్మ ఇటీవల మృతిచెందటంతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మెండె రాజయ్యనను పరామార్శించారు. అదేవిధంగా గ్రామంలోని ఇసంపల్లి ఇసంపల్లి ఓదెలు, పైడాకుల చిన్న కొమురయ్య, మాదరబోయిన అనుమక్క ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు ఆర్పించి కుటుంబ సభ్యులను పరామార్శించారు. సూరయ్యపల్లి గ్రామానికి చెందిన కొండ్ర రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు ఆజీంఖాన్, జిల్లా సోషల్‌మిడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలం లోని ప్రైవేటు పాఠశాలల్లో సరైన వసతులు లేవని విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లుగా టాయిలెట్స్ లేకుండా అరకొర వసతులతో పలు పాఠశాలలు నడిపి స్తున్నారని మండలానికి విద్యాశాఖ అధికారి ఇంచార్జిగా ఉండడంతో సరైన న్యాయం చేయలేకపోతున్నారని మండలానికి పూర్తిస్థాయి అధికారాలతో ఎంఈవోను కేటాయించాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం మండలాధ్యక్షులు కుడుకల జనార్దన్ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. డిఈవో వచ్చే వరకు ధర్నా విరమించమని భీష్మించుకు కూర్చోగా పోలీసులు జోక్యం చసుకొని డిఈవో రాధాకిషన్‌తో ఫోన్‌లో బీజేవైఎం మండల అధ్యక్షుడితో మాట్లాడించగా ఇక్కడి స్కూళ్లలో ఉన్న పరిస్థితులను వివరించి ఇంచార్జి ఎంఈవో ఉండడంతో మండలంలోని విద్యా వ్యవస్థకు న్యాయం చేయలేకపోతున్నారని తక్షణమే ఎంఈవోను నియమించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని జనార్దన్ డిఈవోతో అనగా సమస్య మా దృష్టికి మీ ద్వారా ఇప్పుడే వచ్చిందని తప్పకుండా మండలంలో పర్యటించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని డిఈవో హామీ ఇచ్చారని వారి హామీ మేరకు ధర్నాను విరమిస్తున్నామని కుడుకల జనార్దన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# కంటి వెలుగు శిబిరం వంద శాతం విజయవంతం చేయాలి

## -- జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద శాతం ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి. రవి అన్నారు. శుక్రవారం ఆయన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలోని కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కంటి చూపు మందగించిన వారికి కళ్ళజోడు తో పాటు శస్త్ర



చికిత్సలకు అవసరమైన వారిని కూడా గుర్తించాలన్నారు. రీడింగ్ అద్దాలు పంపిణీ, ప్రిస్క్రిప్షన్ నమోదు కేంద్రాలను కూడా ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. కేంద్రాలకు వచ్చిన వారికి సరైన వసతులను కల్పించేందుకు ఏర్పాట్ల పై స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలందరికి సద్వినియోగం అయ్యేలా ప్రచారం జరిపి కేంద్రాలకు తరలించి పరీక్షలను విజయవంతం చేయలన్నారు. అంతేకాకుండా కేంద్రాల వద్ద తాగునీటి వసతితో పాటు తగిన కుర్చీలు, షామియానాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల తహశీల్దార్ సుజాత, ఎంపిడివో శైలజ, వైద్యాధికారి రవి శంకర్, మేడంపల్లి గ్రామ సర్పంచ్ గంగ మహేశ్వరి, మాజీ సరపంచ్ రవి వర్మతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు చొప్పదండి మున్సిపాలిటి తోపాటు పలువురు అభిమానులు కెకులను కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ వారు ఆయురారోగ్యాలతో ఉండి మరింత ప్రజాభివృద్ధికి కృషి చేయాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతికుమార్, మేనేజర్ ప్రశాంత్, జూనియర్ సహాయకులు అంజయ్య, కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, పెరుమండ్లమానస గంగయ్య గౌడ్, చేపూరి హేమ సత్యనారాయణ, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, దండె జమున క్రిష్ణ, నలుమాచు జ్యోతి రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఖాజు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో గురువారం విడుదలైన క్యాట్ (నాలెడ్జ్ అప్టిట్యూడ్ టెస్ట్) సెకండ్ లెవెల్ పరీక్షలో స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయదుందుభిని మోగించారు. 35 మంది విద్యార్థులు క్యాట్ లెవెల్-2 పరీక్ష రాయగా అందులో 33 మంది విద్యార్థులు మెడల్స్ అండ్ సర్టిఫికేట్స్ పొందారు. ముగ్గురు విద్యార్థులు క్యాష్ అండ్ మెడల్స్ పొందారు. ఇందులో 7వ తరగతికి చెందిన పెద్ది సత్యవ్రత్ కెమిస్ట్రీ విభాగంలో, 8వ, 10వ తరగతి విద్యార్థుల గంప హాసిని గంధ సహస్రలు మ్యాథ్స్ విభాగంలో (ఒక్కరికి వెయ్యి రూపాయల చొప్పున) రూ. 3వేలు బహుమతిని పొందారు. అలాగే మ్యాథ్స్ విభాగంలో 16 మంది విద్యార్థులు, కెమిస్ట్రీ విభాగంలో 12 మంది విద్యార్థులు మెడల్స్ అండ్ సర్టిఫికేట్స్ పొందారు. ఈ సందర్బంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. సచిన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య టెక్నో కరికులం మైక్రో లెవెల్ టీచింగ్, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లనే ఈ ఫలితాలు పొందడం సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీన్ వంశీకృష్ణ, ఒలంపియాడ్ ఇంచార్జీ నరేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ అనుపమరావు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం 2023 క్యాలెండర్ తహసీల్దార్ అనుపమరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్తాపత్రిక నిజాలను నిర్భయంగా ప్రజలకు తెలిపే పత్రిక అని అన్నారు. దిన పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి అభివృద్ధికి విరాళాన్ని అందించి ముస్లిం భక్తిని చాటుకుని మనమంతా సమానామని చాటారు. ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన మహ్మద్ సలీం పాషా పెద్దపల్లిలో వ్యాపారంలో స్థిరపడి ఆలయ అభివృద్ధికి 10116/- రూపాయలను ఆలయ కమిటి నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనవిద్యాబ్యాసం చొప్పదండిలోనే కొనసాగిందని అన్నారు. ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ మరికొంత అభివృద్ధి పనులు ఉన్నాయని దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, శ్రీబాష్యం నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘ నాయకులను సన్మానించిన బిజెపి నాయకులు

### డా.ఎడమల శైలేంధర్‌రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బీసి సంక్షేమ సంఘం నాయకులను శుక్రవారం సన్మానించిన ఎడమల శైలేంధర్‌రెడ్డి. ఇటీవలే బిసి సంక్షేమ సంఘం నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దీటి వెంకటేష్ పటేల్, రాయికల్ మండల అధ్యక్షులు బండారి సాయిరాజ్ గౌడ్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల సతీష్‌నేతలను సన్మానించి వారికి ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు ఎడమల శైలేంధర్ రెడ్డి మాట్లాడుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి సామాజిక సంఘ కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాజెంగి విష్ణు, అనిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ పంపిణీ చేసిన సర్పంచ్

కాల్వ.శ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కొనకటి మల్లారెడ్డి చేతులమీదుగా శుక్రవారం యువకులకు క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువకులు క్రీడలతో పాటు క్రమశిక్షణ సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుండాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దేహదారుఢ్య కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు మేడి అశోక్ గౌడ్ మధ్యల రాజేష్, ముంజల శ్రీనివాస్, మేడి ప్రవీణ్, మిరియాల ఘట్ట స్వామి మిర్యాల ప్రణీత్ తదితరులున్నారు.

## కంటివెలుగుపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన రెండవ విడత కంటి వెలుగుపై అవగాహన కల్పించారు. ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంద గ్రామం మల్లన్నపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భక్తు విజయ్‌కుమార్ కంటి వెలుగుపై రహాదారిన పోయే పలువురికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చెయించుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అందత్వ నివారణ కోసం కృషి చేయడం హర్షనియమని అన్నారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులంతా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో మలబార్ గోల్డ్ ఉపకార వేతనాల పంపిణీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 27 మంది విద్యార్థులకు మలబార్ గోల్డ్ సంస్థ వారు రూ. 2,16,000/- ఉపకార వేతనాలను అందించారు. శుక్రవారం రోజున కళాశాలలో మలబార్ గోల్డ్ సంస్థ వారు విద్యార్థులకు చెక్కులు అందించారు. ఒక్కొక్క విద్యార్థికి 8 వేల రూపాయల చొప్పున ఉపకార వేతనం అందించి, విద్యలో ముందంజలో ఉండి ఆర్థికంగా వెనుకబడి ఉన్న విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలను అందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాబోయే సంవత్సరం మరింత మంది విద్యార్థులకు సంస్థ నుండి ఉపకార వేతనాలు అందించుటకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, సంస్థ ప్రతినిధులు విక్కీ, శ్రీనివాస్, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా-సహాయం చేసే చేతులే మిన్నా

### నిరుపేద కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగరం (శ్రీరాములపల్లి) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కాసారపు మల్లేషం అనారోగ్యంతో బాధ పడు తుండగా, ఆ గ్రామానికి చెందిన యువకులు, ప్రజలు విషయం తెలుసుకొని తల ఒక చెయ్యి వేసి రూ. 50 వేల రూపాయలు జమచేసి, మల్లేషంను హాస్పిటల్ తీసుకువెళ్లి వైద్యం చేయించారు. ఆర్థిక సాయం అందించిన గ్రామ



యువకులు, ప్రజలకు మల్లేషం కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించడానికి కృషి చేసిన యువతను గ్రామ ప్రజలు అభినందించారు.

మెటుపల్లి వార్త

# మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావుపై, కృష్ణారావులపై ఆరోపణలు అవాస్తవం

## -ఆరోపణలు ఋజువు చేయాలని కాంగ్రెస్ శ్రేణుల సవాల్

మెట్‌పల్లి అర్బన్- ప్రభాతవార్త :

మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మెన్ జువ్వాడి కృష్ణారావులపై బిఆర్‌ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని అట్టి ఆరోపణలను ఋజువు చేయాలని కాంగ్రెస్ శ్రేణులు సవాల్ విసిరారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిటిడి బోర్డు స్వయం ప్రతిపత్తి గల సంస్థ అని దానికి చైర్మెన్, డైరెక్టర్లు ఉంటారాని వారిని నియమించడం వరకే మంత్రిగా బాధ్యత ఉంటుందని అందులో జరిగే అవకతవకలకు మంత్రికి ఎలాంటి సంబంధం ఉండదని ప్రస్తుతం టిటిడి బోర్డు సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే



విద్యాసాగర్‌రావుకు, ఆయన ఆనుచరులకు తెలియకపోవడం బాధాకరమన్నారు. అలాగే జువ్వాడి కృష్ణారావుపై చేసిన ఆరోపణలను ధర్మపురి దేవస్థానం సమక్షంలో ఋజువు చేసే దమ్ముందా..? అని సవాల్ చేశారు. ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను నిరూపించాడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులము సిద్దంగా ఉన్నామని 2011 ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో ఏడు కోట్ల రూ.లకు క్రాస్ ఓటింగ్ చేసిన కారణంగా కెసిఆర్ ఎమ్మెల్యే విద్యాసాగర్‌ఱావును నాలుగు నెలలు సస్పెండ్ చేసిన విషయం వాస్తవం కాదా.., దీనిపై ప్రగతి భవన్ ముందు నిరూపించడానికి సిద్ధం అని సవాల్ విసిరారు. చేసిన ఆరోపణలకు సమాధానం ఇచ్చే తెలివి లేక విచ క్షణ కొల్పోయి ఇష్టారీతిగా మాట్లాడితే తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఒటు హక్కు ఉన్న వారిని స్థానికేతరులు అని ఎలా అంటారాని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం,మ ఒడలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు ఇల్లుందుల రాజు, తుమ్మనపల్లి రాంప్రసాద్, దుర్గం శేఖర్, గోరుమంతుల ప్రవీణ్, బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హాఫీజ్, అందె మారుతి, పిడుగు తిరుపతిరెడ్డి, క్రాంతి కుమార్, కంబ సురేష్, పుల్ల రాజగౌడ్, పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియు రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 29న కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్‌టియు రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్ పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 బంగ్లాస్ ఏరియాలో ఎస్‌సిసిడబ్ల్యూయు-ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఈ.నరేష్, కోంద్ర మొగిలి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కులు, సౌకర్యాల కోసం ఐఎఫ్‌టియు అనేక సమ్మెలు, పోరాటాలు నిర్వహించిందని అన్నారు. భవిష్యత్‌లో సింగరేని కాంట్రాక్టు కార్మికుల కోసం బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించే క్రమంలో, మిలిటెంట్ పోరాటాలు సైతం నిర్వహించే క్రమంలో ఈ మహాసభలను నిర్వహించనున్నట్లు, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పులిపాక రాజేందర్, ఎర్రోళ్ల సారయ్య, గుండ్ల పోశం, నాగపురి పోశం, గొట్టె లక్ష్మీనారాయణ, ఎ.మహేష్, ఆర్.కళావతి, రాజేశ్వరీ, యాదమ్మ, ఎన్.శంకర్, సుగుణ, పద్మ, మల్లేష్, శ్రీనివాస్, సుధాకర్, రాజయ్య, కనకలక్ష్మి తదితరులున్నారు.

# ఒపెన్ వర్సిటి విద్యార్థుల్లారా!

## -'న్యాక్' గుర్తింపులో భాగస్వాములు కండి

### -ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటి పరిధిలో 2020-2021 విద్యా సం. నుంచి 2022-23 విద్యా సం. వరకు మధ్య కాలంలో పట్టణంలోని అంబేద్కర్ ఒపెన్ యూని వర్సిటి అధ్యయన కేంద్రం లో బిఎ, బికాం, బిఎస్సి కోర్సులు చదివిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సం. విద్యార్థులకు అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటికి, నేషనల్ అస్సెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) గుర్తింపులో భాగంగా బెంగుళూర్‌కు చెందిన నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ నుంచి మెయిల్ వస్తాయని అట్టి మెయిల్స్‌కు ఒపెన్ చేయగానే, గూగుల్ ఫోరం వస్తుందని ఆ ఫోరమ్‌లో ఉన్న ప్రశ్నావలిని నింపి సబ్మిట్ చేయాలని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటి అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ డా.బూర్ల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) ప్రధాన కార్యాలయమైన బెంగుళూర్ నుంచి అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటి అధ్యయన కేంద్రాల్లో చదివిన విద్యార్థులకు గూగుల్ ఫామ్‌లను మెయిల్ ద్వారా నిర్వహకులు పంపుతారాని, అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటికి సంబంధించిన ప్రశ్నావళి విధిగా నింపి పంపాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మొదటి దశలో వచ్చిన మెయిల్స్‌ను పరిశిలించి విద్యార్తులు సరైన సమాధానాలు ఇవ్వాలని కోరారు. విద్యార్థులందరూ విధిగా సర్వేలో పాల్గొనాలని, అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటికి న్యాక్ గుర్తింపులో బాగాస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ ఒపెన్ యూనివర్సిటి కేంద్రం కౌన్సిలర్లు, బిల్ల రాజేంధర్, వెంకన్న, మధుబాబు, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కప్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రికి చంద్రశేఖరరావు పుట్టినరోజు పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శుక్రవారం ఎలిగేడు మండలం రాములపల్లి,ర్యాకల్‌దేవ్‌పల్లి,ముప్పిరితోట గ్రామీణ స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ యువత చెడు అలవాటులకు లోన్ కాకుండా ఆటలపై దృష్టిపెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి,సర్పంచులు గోపు విజేందర్‌రెడ్డి, సౌమ్య ,ఐలయ్య యాదవ్, ఎంపీటీసీ ప్రేమలత, లక్ష్మయ్య, కోమల్‌రెడ్డి, లక్ష్మణ్,విజయ్, నరేష్, నాయకులు వినోద్,సంపత్, శ్రీనివాస్,సాగర్,మధు,సందీప్‌లతో పాటు క్రీడకారులు పాల్గొన్నారు.

# వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో వార్త విలేఖరి రుద్ర రాంప్రసాద్ ఆధ్వర్యంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్ వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాతారాం ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, గడ్డం నవీన్‌రెడ్డి, నాగరాజు, రాజేంధర్, గుయ్య శ్రీశైల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో

# ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన వెల్పుల గంగామల్లమ్మ ఆనారోగ్యంతో మృతి చెందగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజనర్సయ్య, వార్డు మెంబర్ మహేంధర్, గుగ్లావత్ రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలి : ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే



పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ తెలుగు దినపత్రిక వార్త 2023 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పత్రికలు ప్రజా గొంతుకగా పనిచేసి ప్రభుత్వానికి ప్రజల సమస్యలు తెలిపే వారధి లాగా ఉండాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వార్తా పత్రిక ప్రారంభమై ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టి కి తీసుకువచ్చిన ఘనత వార్తా పత్రికదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు బూర్ల సింధుజ,గొల్లె కావేరి, భూమేష్, కె.వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి,ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి,తంగేళ్ళ స్వప్న కుమార్, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపిఓ అనిల్‌రెడ్డి,ఢిప్యూటి తహసీల్దార్ సాయి కృష్ణ,ఏపిఎం సుధాకర్,ఆర్ఐలు పాల్గొన్నారు.

# ఎర్దండిలో కొనసాగుతున్న అట్‌బీహరి వాజ్‌పేయ్ క్రికెట్ టోర్నమెంట్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని ఎర్దండి గ్రామంలో నిర్వహిస్తున్న అటల్ బీహరి వాజ్‌ఫేయ్ క్రికెట్ టోర్నమెంట్‌లో వర్షకొండ-డబ్బా గ్రామాల టీంలు పాల్గొనగా వారిని బిజెపి నాయకుడు సురభి నవీన్ శుక్రవారం ఆయా టీం సభ్యులను అభినందించారు. ఈ మేరకు సురభి నవీన్ మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ క్రీడలను ప్రోత్సాహిస్తానని నేటి రోజుల్లో యువకులు చెడు మార్గాల్లో వెళ్ళకుండా క్రీడలు చాలా దోహదపడుతాయని తెలిపారు. ఇప్పటికే కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట ్నం మండలాల్లో క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు జకరయ్య, ఎంపిటిసి బాశెట్టి గణేష్-రాధ, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, బిజెపి , బిజెవైఎం నాయకులు బోడ నవీన్, సుంచు రణధీర్, మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగాజలంతో గ్రామదేవతలకు జలాభిషేకం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో గ్రామస్థులు ఇంటికొక్కరు అమావాస్యను పురష్కరించుకుని గ్రామానికి సుమారు 5కిలోమీటర్ల దూరంలో ఉన్న మోగిలిపేట గంగాదేవి నీళ్ళను తీసుకవచ్చి గ్రామదేవతలకు జలాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్, ఉపసర్పంచ్ దంతాల సాయిప్రసాద్, విడిసి సభ్యులు, గ్రామ కమిటి సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

# సోమారపు సత్యనారాయణ రామగుండంలో చేసిన అభివృద్ధి ఏమిటి ?

**- రామగుండం అభివృద్ధి ప్రధాన ఎజెండా తాను ముందుకు**

**- నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ రామగుండంలో చేసిన అభివృద్ధి ఏమిటని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సర కాలంలోనే రామగుండంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ ఖాజీపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగిన సోమారపు సత్యనారాయణ ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా కోట్లాది రూపాయలతో ఈ ప్రాంతాన్ని సమస్యలు లేని రామగుండం నగరంగా తీర్చిదిద్దుతున్నానని అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. 39వ డివిజన్‌లో ఇది వరకే కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుతం 20లక్షల పట్టణ ప్రగతి నిధులతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెలిపారు. తాగునీటి సమస్యను తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కోసం తాను అహర్నిషలు పని చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.సుమణ్ రావు, కార్పొరేటర్ జెట్టి జ్యోతి రమేష్, కొత్తపల్లి సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్, నాయకులు పొన్నం లక్ష్మణ్, మోహిద్ సన్నీ, మంథని సంపత్ తదితరులున్నారు.




## ఘనంగా సహస్ర కాలేజి వార్షికోత్సవం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*




జిల్లా కేంద్రంలోని సహస్ర జూనియర్ కాలేజి వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య హజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో రాణిస్తు అటలో పాటాలో పాల్గొని అన్నారు.విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు రైతులపైన కాన్సెప్ట్,మరియు అమ్మాయిలకు రక్షణ దాని అవకశ్యతపై చేసిన అంశాలను రుపోందించారు. విద్యార్థులు నృత్యాలు అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిద్ధిరాల శ్రీనివాస్, డైరెక్టర్లు పవన్‌కుమార్,నరేష్,కుమారస్వామి అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులకు పెన్షన్ల పంపిణీ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



క్యాన్సర్ బాధితులకు కటుకు రజిత సౌజన్యంతో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులకు మనోధైర్యాన్ని పెంచేందుకే, వారికి చికిత్సకు గాను ప్రతి నెల 516 రూపాయలను 37 మందికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. క్యాన్సర్ బాధితులకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, దొంత శ్రీనివాస్, రాకం లత దామోదర్, ధరణి స్వరూప జలపతి, జెవి మౌనిక రాజు, నాయకులు అడప శ్రీనివాస్, నూతి తిరుపతి, బొడ్డు రవీందర్, పొన్నం లక్ష్మణ్, కలువల సంజీవ్, పిల్లి రమేష్, మధూకర్ రెడ్డి, ఈదునూరి శ్రీకాంత్ తదితరులున్నారు.

## గోదావరిఖని ఆర్టీసీ డిపో మెనేజర్‌కు ఆమ్ ఆద్మీ నేతల వినతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని ఆర్టీసీ డిపో మెనేజర్‌కు శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు వినతి పత్రాన్ని సమర్పించారు. కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు సిద్ధిపేటలో ఆగకుండా నాన్ స్టాఫ్ బస్సులు అధికం చేయాలని, మినీ బస్ షెల్టర్స్ హైవే పైన ఏర్పాటు చేయాలని, బస్సు వచ్చే ముందు అనౌన్స్ మెంట్‌తోపాటు ఎల్ఇడి స్క్రీన్స్ టైమింగ్ ఏర్పాటు చేయాలని, గూగుల్ పే, ఫోన్ పే, పిఓఎస్ స్కానింగ్, సేవలు అందుబాటులోకి తేవాలని, ఫోన్ రీఛార్జి పాయింట్స్ ఏర్పాటు చేయాలని, ఫ్రీ వైఫై జోన్లు ఏర్పాటు చేయాలని ఈ వినతి ద్వారా కోరారు. ఆయన వెంట నాయకులు బాలు, రిషి, మల్లికార్జున్ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

**అధికారులతో సమీక్షించిన చొప్పదండి శాసనసభ్యులు**

*ప్రభాతవార్త,గంగాధర.*



చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండల,గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్షాసమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలలో నూతన గ్రామ పంచాయితీ భవనాలు,ఇజిఎస్ ద్వారా మంజూరు అయిన పనులు,సిసిరోడ్లు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్ ఎఇ,డిఇలు పాల్గొన్నారు.

## వరిలో మొగి పురుగు, వేరుకుళ్ళు పై రైతులకు అవగాహన

**-- జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

*ఓదెల, ప్రభాత వార్త:*



రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఓదెల మండలం గుండ్లపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరిలో మొగి పురుగు, వేరు కుళ్ళు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హాజరై మాట్లాడుతూ.... ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో కాండం తొలిచే పురుగు, మింగి పురుగు ఉధ్బలు ఎక్కువగా ఉండటాన్ని గమనించడం జరిగిందని, కావున ఈ మొగి పురుగు ఉధ్బలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, తగు నివారణ చర్యలు పాటించాలని తెలిపారు. మొగి పురుగు నివారణకు రైతులు కోరాంట్రానిలిప్రోల్ 60 మి.లి, క్ష మారడానికి లేదా 4 కిలోల క్లోరాంట్ర నిలిప్రోల్ 0.44 గులికలను వాడాలి లేదా గ్రా. కార్బాప్ హై జోక్లోరైడ్ 50 ఎస్‌పి ముందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే వేరుకుళ్ల అనేది సల్ఫేట్ చర్యల వలన వస్తుందని, కావున రైతులు పొలాన్ని ఆరబెడుతూ వేర్లను కదిలించితే ఆ ఆక్సిజన్ అందించడం ద్వారా తగ్గించవచ్చునని అన్నారు. అలాగే ప్రామాజనజోల్ అందించాలన్నారు. రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఓ గౌతు కళ్యాణ్ కుమార్, ఎండి. శుద్ధాంత్, సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగర్జున, ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ పిట్టల రవి కుమార్, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్సీ మధుసూదనచారి**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కుల వృత్తిదారులకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, స్వర్ణకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలంగాణ అసెంబ్లీ తొలి స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి అన్నారు. గురువారం సాయంత్రం పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్‌లో జరిగిన పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ వ్యవస్థ మూలంగా స్వర్ణకార వృత్తిదారులు నానాటికి ఎదుర్కొంటున్న ఇబ్బందులను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుపోయి స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలంగాణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి చేవూరి వెంకటస్వామి, పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శ్రీరామోజు రాజు, నాయకులు పూర్ణాచారి, కన్నెకంటి సత్యం, కందుకూరి ప్రకాష్ రావు, శ్రీరామోజు సత్యనారాయణ, వెంకట నర్సయ్య, పాలకొండ శ్రీనివాస్, విజయగిరి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులున్నారు.

## ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించిన భూపాలపల్లి జడ్పీచైర్మన్

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



మండలం లోని జూలపల్లి గ్రామంలో గల ఎల్లమ్మ దేవాలయాన్ని భూపాలపల్లి జడ్పి చైర్మన్ జక్కు హర్షిని రాకేష్‌లు శుక్ర వారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బొల్లపల్లి తిరుపతి గౌడ్, కమాన్‌పూర్ మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ, బొల్లపల్లి కొమురయ్య గౌడ్, రాజయ్య గౌడ్, బొల్లంపల్లి సంతోష్, పడాల రాములు, గడ్డం మధునయ్య, పడాల రాజయ్య, బొమ్మగాని రవి, పడాల మల్లేష్, గునిగంటి రమేష్, బొల్లంపల్లి శ్రీనివాస్ గౌడ్, జూలపల్లి గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్యకు ముస్తాబైన ఆలయాలు





**- నేడు మామిడిపల్లి,నాగారంలో మాఘ అమావాస్య జాతర ఉత్సవాలు**

**- భక్తులకు అన్ని సౌకర్యాలకు కల్పించిన పాలకులు, అధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం మామిడిపల్లి, నాగారం గ్రామాల్లో శనివారం నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఉత్స వాలకు ఆలయాలు ముస్తాబు అయ్యాయి.ప్రతి యేటా నిర్వహించే ఈ మాఘ అమావాస్య జాతరకు రెండు గ్రామాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దత్తత తీసుకుంది. ప్రతి సారి ఈ ఆయలంలో ఆధ్వర్యంలోనే మామిడిపల్లిలో మాఘ అమావాస్య జాతరను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఆలయాధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తారు. అదేవిధంగా నాగారంలో గుట్టపైనా శ్రీ కొదండ రామస్వామి ఆలయంలో పాటు భక్తాంజనేయా భారీ విగ్రహం ఉంటుంది. వీటిని దర్శించుకునేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి అధికంగా భక్తులు తరలివస్తుంటారు. ఇక్కడ ఏర్పాట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం చేస్తుంది. అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ సమర్పించనున్నారు.మామిడిపల్లిలో భక్తులు వన భోజనాలు చేసుకునేందుకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయాధికారులు తెలిపారు.

# తెలంగాణ వనరుల జోలికోస్తే ఊరుకునేది లేదు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణలోని వనరుల జోలికోస్తే ఊరుకునేది లేదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి ఉనికిని నిర్వీర్యం చేసేందుకు, ఇక్కడి వనరులను చేజిక్కించుకునేందుకు కేంద్రం ఎంఎండిఆర్15 యాక్ట్‌ను కుట్రపూరితంగా రూపొందించారని ఎమ్మెల్యే ఆయన ఆరోపించారు. శుక్రవారం ఆర్జీ 2 వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన బొగ్గు బాయి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణకు ఆయువు పట్టు అయిన సింగరేణి ఉసురు తీసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని, సింగరేణి సంస్థకు చెందిన నాలుగు బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని నిలిపివేసేంత వరకు తాము పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రత్యేక తగిన బుద్ధి చెబుతారని హెచ్చరంచారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, పులేందర్, శంకర్, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు అయిలి శ్రీనివాస్, మాదాసు రామ్మూర్తి, దే



వెంకటేశం, జక్కుల దామోదర్, మల్లేశ్వర్ రావు, ఐ.సత్యం, బేతి చంద్రయ్య, ముస్కుల అనిల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మేడి సదానందం, గుడెల్లి రాంచందర్, పాశం శ్రీనివాస్, ఎ.గోపాల్ రావు, పులి రాకేష్, కంది గోపాల్, కారం వినయ్, ప్రశాంత్ గౌడ్ తదితరులున్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లను కార్మికులకు పంపిణీ చేశారు.

# సింగరేణి డైరెక్టర్ ఓపి 31కి రిటైర్మెంట్

**- ఖాళీ కానున్న రెండు డైరెక్టర్ పోస్టులు**

**- డైరెక్టర్ ఫా పోస్ట్ బలరాం నాయక్‌కి.?**

**- డైరెక్టర్ ఆపరేషన్ పోస్ట్ ఏఎల్పి జీయం ఎన్‌వికెకి.?**

**రామగిరి, జనవరి20, ప్రభాతవార్త:** 1962లో జన్మించి సింగరేణి సంస్థలో 1983లో అపాయింట్మెంట్ అయ్యి అంచలంచలుగా ఎదుగుతూ సంస్థ అభివృద్ధిలో పనిచేస్తున్నారు ఆయనే డైరెక్టర్ ఆపరేషన్, సావాల్గే చంద్రశేఖర్. అయితే గత సంవత్సరంమే 60సంవత్సరాలు పూర్తి చేసుకొని రిటైర్మెంట్ తీసుకునే వారు. కానీ జూలై 2021లో జరిగిన సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో సీఎండీ తీసుకున్న నిర్ణయం రిటైర్మెంట్ వయస్సు 60నుంచి 61కి పెంపు. దీంతో డైరెక్టర్ ఓపి ఎస్.చంద్రశేఖర్ కొనసాగుతున్న విషయం విధితమే. ఈక్రమంలో పెంచిన సంవత్సరం కాలంతో ఈనెల చివరి 31తో 61సంవత్సరాలు పూర్తి చేసుకొని రిటైర్మెంట్ ఎస్.చంద్రశేఖర్ అవ్వనున్నారు.
ఖాళీ కానున్న రెండు డైరెక్టర్ పోస్టులు..: అయితే ఈ నెల చివరితో డైరెక్టర్ ఓపిగా, అదనంగా డైరెక్టర్ ఫాగా, పనిచేస్తున్న సావాల్గే చంద్రశేఖర్ 31కితో రిటైర్మెంట్ కానుండగా దీంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్న సింగరేణి సంస్థలోని రెండు డైరెక్టర్ల పోస్టులు ఖాళీ అవ్వనున్నాయి. అయితే ఈ పోస్టులకు అర్హులు గల వారెవ్వరో.? ఈ రెండూ పోస్టులకు వేర్వురుగా ఇద్దరు డైరెక్టర్లు సంస్థ నియమించనున్నదా.? ఒక్కకరినే నియమించి రెండు పోస్టులను వారికి అప్పజెప్పనున్నాదా.? వేచి చూడాలి.

**అదనంగా డైరెక్టర్ ఫా పోస్ట్ బలరాం నాయక్‌కి.?**

ఇప్పట్టికే సంస్థలో అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న యంగ్ డైనమిక్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్‌కి అదనంగా డైరెక్టర్ ఫా పోస్ట్ కట్టబెట్టానున్నదా.? అనే చర్చలు కార్మికుల్లో ఉత్కంఠంతో జోరుగా సాగుతున్నాయి. అయితే ఈయన గతంలో కూడా ఈపోస్టును బలరాం సక్సెస్ ఫుల్‌గా నిర్వహించాడని కార్మికుల్లో, సంస్థలో ఒక మంచి గుర్తింపు ఉంది. దీంతో డైరెక్టర్ ఫా పోస్టును గతంలో మాదిరిగానే మళ్ళీ డైరెక్టర్ ఫైనాన్స్‌గా కొనసాగుతున్న నేనావత్ బలరాం నాయక్‌కి కట్టబెట్టేందుకు సీఎండీ కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

**డైరెక్టర్ ఆపరేషన్స్ పోస్ట్ ఏఎల్పి జీయం ఎన్‌వికెకి.?**



సింగరేణి సంస్థలోని ఖాళీగా అయితున్న ఈరెండు పోస్టులకు అర్హత గల వారికి ఇంటర్వ్యూ నిర్వహించడంకు యజమాన్యం కసరత్తును సైతం సంస్థ చేసింది. అయితే ప్రసుత్తం మూడు నెలలు కీలకంగా ప్రొడక్షన్ నెలలు కావడంతో ప్రసుత్తం రామగుండం రీజియన్‌లోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులో ప్రసుత్తం జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్‌ను ప్రసుత్తం డైరెక్టర్ ఆపరేషన్స్‌గా కొనసాగించడంకు, అదే విధంగా ఇదే గనిలో ప్రాజేక్టు అధికారిగా కొనసాగుతున్న కొలిపాక నాగేశ్వర్ రావుకి జనరల్ ఏనేజర్‌గా ప్రమోషన్ కల్పించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. అదే విధంగా ఈ ప్రతిపాదనలను సైతం సంస్థ సీఎండీ పరిశీలించారని విశ్వసనీయ సమాచారం. అయితే ఆయన కూడా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఎమైనా ఈఉత్కంఠంకు కొద్ది రోజులు వేచి చూడాలి.



# తెల్లబంగారం తెల్లబోతోంది

**- ఇండ్లలోనే నిల్వ ఉన్న పత్తి - చేనులోనే ఉంచిన రైతులు**

**- ధరలేక అవస్థలు పడుతున్న రైతులు - గత యేడాది కంటె తగ్గిన ధర**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెల్ల బంగారం రైతుల ఇంట్లో సిరులు కురిపిస్తుందనే రైతులు ఆశలు ఆడియాశలు అయ్యాయి. పత్తి పంటను ప్రధాన పంటగా సాగు చేసుకుంటూ రైతులు జీవనం సాగిస్తుండగా, ఈ యేడాది ఆశించినంతగా మద్దతు ధర లేకపోవడంతో పత్తి రైతులు దిగాలుపడుతున్నారు. గత యేడాది కంటే మద్దతు ధర లేకపోవడంతో పత్తిని ఏరకుండా చేనుల్లో ఉంచడంతోపాటు ఏరిన పత్తిని ఇండ్లలోనే నిల్వ చేస్తున్నారు. మెట్టప్రాంతమైనా కోనరావుపేట మండలంలో వరి పంట తర్వాత పత్తి పంటను సాగు చేసుకుంటూ రైతులు కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ యేడాది నుంచి రైతులు ఆశించినంతగా మద్దతు ధర లేకున్నా పెట్టుబడులకు చేసిన అప్పులను తీర్చేందుకు కొంత పత్తిని అమ్ముకున్నా మిగితా పత్తిని రైతులు ఇండ్లలోనే నిల్వ చేసుకున్నారు. ఈ యేడాది క్వింటాళుకు రూ.7500 నుంచి రూ.8 వేల వరకు ఉన్నది. గతయేడాది మాత్రం రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పత్తి ధర ఈసారి తక్కువగా ఉండడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ కొనుగోలు కూడా ఇప్పటి వరకు ప్రారంభించలేదు. ప్రారంభించిన దానికి రైతులు పత్తిని అమ్మేందుకు సుముఖంగా లేరు. ఎందుకంటే సీసీఐ పత్తిని రూ. 6 వేల నుంచి రూ.7 వేల వరకు కొనుగోలు చేసే ఆవకాశం ఉంది. దీంతో గత్యంతరం లేక గ్రామాల్లో ఉండే దళారులకు అమ్ముతున్నారు. రైతులు దళారులకు అమ్మే సమయంలో తూకంలో మోసాలతోపాటు, నెలల తరబడి అమ్మిన డబ్బుల కోసం రైతులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా పత్తి పంట సాగు చేసే సమమంలో ఫర్టిలైజర్ యాజమానులు రైతులకు ఎరువులు,మందులను ఉద్దరగా ఇచ్చి, వాటి డబ్బులు తీసుకునేందుకు ఫర్టిలైజర్ యాజమానులే వ్యాపారులుగా అవతారమెత్తి, పత్తిని గ్రామాల్లో కొనుగోలు చేస్తున్నారు. చేసిన అప్పుల కిందకు రైతులు పత్తిని అమ్ముకునే పరిస్థితి నెలకొంది.

**పత్తి చేనులోనే..:** గత యేడాది మాదిరిగా పత్తి పంటకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తిని ఎరేందుకు రైతులు ఆసక్తి చూపకపోవడంతో చేనంతా పత్తితో నిండిపోయాయి. పత్తికి మద్దతు ధర రాగానే ఏరుదామనే వదిలిపెట్టారు. అదేవిధంగా ఏరిన పత్తిని కాస్తా ఇంట్లోనే నిల్వ చేశారు. ఇలా చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఎందుకంటే పత్తి తెమ శాతం తగ్గిపోవడంతో, పత్తిని తూకం వేసే సమయంలో తక్కువ బరువు వస్తుందని కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇండ్లలో పత్తి నిల్ల ప్రమాదం..:** రైతులు పండించిన పత్తి పంటను విక్రయించకుండా ఇంట్లోనే నిల్వ చేయడం ప్రమాదమని అధికారులు చెబుతున్నారు. పత్తిని విక్రయించేందుకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు ఆనాసక్తి చూపుతున్నారు. కానీ పత్తిని ఎక్కువ కాలం ఇంట్లో నిల్వ చేస్తే ఆగ్ని ప్రమాదాలు వచ్చే ప్రమాదం ఉంది. పాత ఇండ్లలో పత్తి నిల్వ చేయద్దనీ,ఒక వేల చేసిన కరెంట్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి. గతంలో షార్టుసర్క్యూట్‌తో నిల్వ చేసిన పత్తిని కాలిబూడిద అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వాటిని పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు పండించిన పత్తికి మద్దతు ధర కల్పించి,సీసీఐ ద్వారా కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



# పిఎం శ్రీ కి ఎంపికైన పాఠశాలలను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ రాజీవ్



**వెల్గటూర్,ప్రభాతవార్త :** నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా)కి ప్రాథమికంగా ఎంపికైన వెల్గటూర్ ఉన్నత పాఠశాల,కొత్తపేట ప్రాథమిక పాఠశాలలను సమగ్ర శిక్ష రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ పి.రాజీవ్ శుక్రవారం పరిశీలించారు.ఈ పథకం కోసం ఎంపిక కావడానికి అన్ని పాఠశాలల నుంచి పాఠశాలకు సంబంధించిన పలు అంశాలపై ఆన్లైన్లో ప్రశ్నావళి ద్వారా సర్వే నిర్వహించారు.ఇందులో 60 శాతంకు పైగా అనుకూల పరిస్థితులను పాఠశాలలను ఈ పథకం కోసం ఎంపిక చేశారు.ఇందులో జగిత్యాల జిల్లాలో అత్యధికంగా వెల్గటూర్ మండలంలో 13 పాఠశాలలు ప్రాథమిక స్థాయిలో ఎంపికయ్యాయి.కాగా ప్రశ్నావళిలో పాఠశాలలు పొందుపరిచిన అంశాలను ఆయన రెండు పాఠశాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.పాఠశాల భవనం,విద్యార్థుల నమోదు హాజరు తీరు,మరుగుదొడ్ల నిర్వహణ,తాగునీటి వసతి,వేతుల శుభ్రత,సురక్షిత పాఠశాల వంటి అంశాలను ఆయన పరిశీలించారు.ఈ పథకానికి ఎంపిక అయితే ఐదేళ్ల వ్యవస్థలో కార్పొరేట్ వసతుల కల్పన,ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ,స్మార్ట్ క్లాస్ రూమ్స్,డిజిటల్ లైబ్రరీలు,సైంటిఫిక్ లాబరేటరీ,వృత్తి పరమైన ప్రయోగశాలలు,ప్లాస్టిక్ రహితంగా ఆహ్లాదకరమైన వాతావరణం,శుద్ధ జలం,నాణ్యమైన విద్య,ఇంటర్నెట్ సదుపాయం,నైపుణ్యాల అభివృద్ధి,ఆరోగ్య కార్యక్రమాలు వంటివి సమకూరనున్నాయి.పిఎం శ్రీతో పాటు రెండు పాఠశాలలోనూ మన ఊరు మన బడి పనుల ప్రగతిని పరిశీలించారు.ఆయన వెంట మండల విద్యాధికారి బత్తుల భూమయ్య,ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పద్మలత, ప్రణీత, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై

### - బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు - ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్



**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి పల్లెల్లోని యువత, వివిధ పార్టీల నాయకులు ఆకర్షితులై పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పచ్చునూర్ గ్రామంలోని బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీలోనుండి యువకులు మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 200మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరారు. గులాబి గూటికి వచ్చిన యువతకు ఎమ్మెల్యే రసమయి, జీవిఆర్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ బీఆర్ఎస్ 8ఏళ్ల పాలనలో పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం జీవిఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనతోపాటు మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రసమయి బాలకిషన్ గెలుపు కోసం కార్యకర్తలు, యువకులు కృషి చేయాలని అన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు మహిళలు కోలాటాలు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామ సర్పంచ్‌లు వసంతవీరయ్య, పృథ్వీరాజ్, గోపాల్‌రెడ్డి, మండల నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, పార్నంది కిషన్, మల్లగల్ల నగేష్, రత్నం, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో సైలెంట్ ఆపరేషన్

### - భవిష్యత్‌కై పావులు కదుపుతున్న సత్తన్న



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ మాజీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ రాజకీయ భవిష్యత్‌కై సైలెంట్‌గా పావులు కదుపుతున్నారు. గత ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ చేతిలో ఓటమి పాలయ్యారు. అంతకు ముందు రెండు పర్యాయాలు వరుసగా విజయం సాధించినప్పటికీ కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఆయన ఓటమి పాలయ్యారు. ఆతరువాత ఈ ప్రాంతంలో ఏర్పడిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి సోమారపు సత్యనారాయణ బిజెపి పార్టీలో చేరారు. ఆ తరువాత కొద్ది రోజులకే బిజెపి పార్టీ సత్యనారాయణను జిల్లా అధ్యక్షునిగా నియమించి సముచిత స్థానం అందించారు. అప్పటి నుంచి రాజకీయంగా ఏదైనా పరిణామాల ఫలితంగా వచ్చే చిన్న చితక సమస్యలు మినహా పార్టీ అధిష్టానానికి కూడా సోమారపు సత్యనారాయణ ఒక సీనియర్ రాజకీయ నాయకులుగా, విద్యావంతులుగా మంచి ప్రాధాన్యత ఇస్తుందని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు. ఇక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయంగ తనదైన శైలిలో ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం భాజాపా జాతీయ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ వివేక్ వెంకటస్వామి లాంటి వారితో కూడా సత్సంబంధాలు కలిగి ఉన్నారు. అలాగే స్థానికంగా కూడా తనకంటూ ఇప్పటికే ఉన్న ప్రత్యేకతను కూడా మరింత విస్తృత పరిచి ప్రతీ రోజూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామగుండం రాజకీయాలలో ఆరి తేరిన రాజకీయ నాయకులుగా గుర్తింపు పొందిన సోమారపు సత్యనారాయణ మరింత పట్టుకోసం ప్రయత్నాలు తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అయితే గత కొంత కాలంగా సోమారపు సత్యనారాయణ బిజెపి అభ్యర్థి రంగంలో ఎన్నికల బరిలో దిగుతారా ? లేదా ? అనే చర్చ ఇక్కడి రాజకీయ వర్గాలతోపాటు సింగరేణి కార్మిక వర్గంలో కూడా చర్చ జరుగుతుంది. భాజాపా పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగితే ఒకటి రెండు వర్గాల ఓట్లు పడవని కొంత మంది ఆయన ముఖ్య అనుచర వర్గం ఆయనతో సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో సోమారపు సత్యనారాయణ ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు కొందరు చెప్పుతుండగా ఆయన తీరా సమాయానికి నిర్ణయం తీసుకుంటారని కొందరు అంటున్నారు. ఇప్పటికే ఒక పర్యాయం స్వతంత్ర అభ్యర్థిగా రామగుండంలో విజయం సాధించిన ఆయన గులాబీ పార్టీలో కూడా టిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆయనకు ఉన్న అనుభవంతో ఈ సారి గెలుపే లక్ష్యంగా ఒకటికి నాలుగు సార్లు పునరాలోచించి ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఏది కూడా ఆచి తూచి మాట్లాడుతున్నారు. ఇక మీద ఆయన ఏది మాట్లాడినా అవసరమైతే ప్రకంపనలు లేపుతాయని ఆయన సన్నిహిత మిత్రు లొకరు తెలిపారు. ఈ ఎన్నికలతో సోమారపు సత్యనారాయణ వయస్సు కూడా అధిక మవుతున్నందు వల్ల ఈ ఎన్నికలలో గెలుపొందాలని ఇదోక ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.

# పేదల మనసు తెలిసిన వ్యక్తి సిఎం కేసీఆర్

### - ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త** తెలంగాణ రాష్ట్రంలో పేదల మనసు తెలిసిన వ్యక్తి సిఎం కేసీఆర్ అని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నుండి 49 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు, 15 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు రాగా పంపిణీ కార్యక్రమం కార్యక్రమం ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై మండల ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సిఎం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు ఆడబిడ్డలకు స్వంత మేనమామ లాగ లక్ష 116 రూపాయలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ వనమాల సాధవ రెడ్డి, తహశీల్దార్ రాజయ్య, ఎంపిడివో శ్రీనివాస్, విండో ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, జిల్లా ఎంపిటీసిల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు నీల కుమార్, కాంతా రెడ్డి, సారయ్య, లక్ష్మి, మహేందర్ రెడ్డి, జ్యోతి రమేష్, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, స్థానిక ఉప సర్పంచ్ భాను చందర్, పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సంతోష్‌కు సాయం చేయరూ..

### - రెండు కిడ్నీలు చెడిపోయి మంచానికే పరిమితం
### - చేతిలో చిల్లిగవ్వ లేక ప్రాణాపాయస్థితిలో బాధితుడు
### - ఇద్దరు చిన్నకూతుళ్లు - భర్తను అదుకోవాలని భార్య మమత వేడుకోలు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** చిన్న కుటుంబంతో చింతలేకుండా జీవిస్తున్న, ఆ కుటుంబంలో ఒక్కసారిగా విధి చిచ్చుపెట్టింది. కూలీ పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ యాజమానికి తీర లేని బాధ వచ్చిపడింది. రెక్కాడితే గాని డొక్కాడని ఆ పేదరికం వ్యక్తిని మంచం పట్టే పరిస్థితిని ప్రకృతి కల్పించింది. రెండు కిడ్నీలు చెడిపోయి, మంచం పట్టిన ఆ బాధితునికి కొలుకోలేని ఆవేదన మిగిల్చింది. కాగా తనకు వచ్చిన వ్యాధిని నయం చేసుకునేందుకు ఖరీదైనా వైద్యం చేయించుకునే స్థోమత లేక దాతల వైపు దీనంగా ఆ కుటుంబం చూస్తోంది. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మందాల సంతోష్‌కు భార్య మమత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. సంతోష్ నిత్యం కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇరువై ఎనిమిదేళ్ల ఉన్న సంతోష్‌కు ఒక్కసారిగా రెండు కిడ్నీలు చెడిపోవడంతో,కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తన ఆరోగ్యం నయం కావాలంటే రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుందని అస్పత్రి వర్గాలు తెలపడంతో ఆ కుటుంబం బోరును విలపిస్తుంది. తినడానికే తిండి గింజలు లేని వారు లక్షల్లో వైద్య ఖర్చుల కోసం ఎలా పెడుతామని రోధిస్తున్నారు. తన భర్తకు నయం అయ్యేలా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి, ఆర్థిక సాయం చేసి, తన చిన్న పిల్లలకు తండ్రిని ఇవ్వాలని బాధితుని భార్య మమత వేడుకుంటుంది.ఎవరైనా దాతలు సాయం చేయాలంటే సెల్ నెంబర్ 8686861639కు గూగుల్‌పే ద్వారా అదుకోవాలని సంతోష్ భార్య మమత కోరుతుంది.





# అంతర్రాష్ట సైబర్ నేరస్తుడి అరెస్ట్

### - అమ్మ ట్రస్ట్ పేరుతో ఆన్లైన్ మోసాలు - చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**వేములవాడ, ప్రభాతవార్త :** సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను అసరాగా చేసుకొని ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరస్తుడిని వేములవాడ రూరల్ సీఐ భన్సీలాల్ ఆధ్వర్యంలో శుక్రవారం అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ జిల్లా నూజివీడు మండలం నర్సపేట గ్రామానికి చెందిన జలం పవన్ చైతన్య సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్‌ల ద్వారా బాధితులకు ఫోన్ చేస్తూ అమ్మ ట్రస్టు పేరు మీద లక్షల రూపాయలు మోసాలకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిందితులపై 420 ఐటీ చట్టం సెక్షన్ 66 డి కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 14 వేల రూపాయలతో పాటు బ్యాంకు పాస్ పుస్తకాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ నేరగాని ఉచ్చులో పడి డబ్బులు నష్టపోయిన వ్యక్తుల వివరాలను పోలీసులు సేకరించారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన ఓ బాధితుడు నిందితుని మోసాలను పోలీసులకు తెలపడంతో పోలీసులు మొబైల్ నెంబర్ సిడిఆర్ విశ్లేషణ ద్వారా నూజివీడులో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.

# టిఎస్‌టిటిఎఫ్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల విద్యావనరుల కేంద్రంలో టిఎస్‌టిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హజు నాయక్, మదన్ లాల్ చేతుల మీదుగా టిఎస్‌టిటిఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం కుమార్ మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో టిఎస్‌టిటిఎఫ్ సభ్యులు ముందంజలో ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారందరూ పేద విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థి కేంద్రీకృత విద్యను అందించాలని విద్యార్థులను వివిధ రంగాల్లో జాతీయ స్థాయిలో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని టిఎస్‌టిటిఎఫ్ సభ్యులు ముందు వరుసలో ఉండి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలబెట్టడంలో ప్రధాన భూమికను పోషించాలన్నారు. జిల్లా అధ్యక్షులు హజు నాయక్ మాట్లాడుతూ బదిలీలో అందరికీ అవకాశం కల్పించాలని, పదోన్నతులు చేపట్టిన తర్వాతనే బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని ప్రస్తుత పే రివిజన్ కమిటీ కాలపరిమితి త్వరలో ముగుస్తున్నందున బకాయిలు విడుదల చేయాలని, ఉపాధ్యాయులు పదోన్నతులకు సంబంధించిన అవాంతరాలన్నింటిని తొలగించి, బదిలీలు షెడ్యూల్ జారీ చేయాలన్నారు. గిరిజనులకు తెలంగాణ ప్రభుత ం ఆరు నుంచి పది శాతం చేసిన జీవో నెంబర్ 33కు రాష్ట్రపతి ఆమోదం పొందే విధంగా చేస్తూ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.



డివిజన్ అధ్యక్షులు అమృత్‌లాల్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించి, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత ఫించన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, 13 జిల్లాల్లో నిలిపివేసిన దంపతులు బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షులు అమృత్‌లాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ భూపతి నాయక్, చందుర్తి మండల అధ్యక్షులు రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్య గణేష్, గౌరవ అధ్యక్షులు లాకవత్ లాక్య, జిల్లా సలహాదారులు లకావత్ బన్నాజీ నాయక్, రమేష్ నాయక్, బిసిటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# యాసంగి వరి యాజమాన్య పద్ధతులపై అవగాహన



రుద్రంగి, ప్రభాతవార్త : రుద్రంగి మండలంలోని రుద్రంగి, మానాల రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో యాసంగి వరి పంటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ మాట్లాడుతూ యాసంగిలో వరి రైతులు మొగి పురుగు(కాండం తొలుచు పురుగు), ఆకు ముడత పురుగులను గమనించినట్లయితే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలను ఒక ఎకరాకు 8 కిలోలు గానీ లేదా కార్బోప్యురాన్ 3జి గుళికలను ఎకరాకు 10 కిలోలు పొలంలో చల్లితే పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. నాట్లు వేసిన పొలాలలో పురుగు లార్వా దశలో పైరును నష్టపరిచినట్లయితే క్వినాల్‌ఫాస్ 2 ఎంఎల్ లేదా ప్రొఫెనోఫాస్ 2ఎంఎల్ లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రా.లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. నాట్లు వేసిన 15 రోజుల తర్వాత సల్ఫైడ్ గాయం ప్రభావం కనిపిస్తుందని, దీని నివారణకు రైతులు తమ పొలాలను చీమ పగుళ్ళు వచ్చేంత వరకు వారం నుండి పది రోజుల వరకు పొలాన్ని ఆరబెట్టాలి. పొలాన్ని ఆరబెడుతూ నీటిని అందించడం వలన సల్ఫర్ డైయాక్సైడ్ కలిసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి, మానాల వ్యవసాయ క్లస్టర్ల విస్తరణాధికారులు జ్యోతి, విజయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు నర్సా రెడ్డి, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షులు రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హాకీ వాలీబాల్ పోటీల్లో మండల క్రీడాకారుల ప్రతిభ

రుద్రంగి, ప్రభాతవార్త : రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నలుగురు విద్యార్థులు అనుముల సంతోష్, దయ్యాల విజయ్, దయ్యాల వంశీ, జాతీయ స్థాయి హాకీ మరియు వాలీబాల్ క్రీడల్లో రోమాల శానయమ్ పాల్గొని రజత పతకం సాధించారు. రుద్రంగి గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చిన సందర్భంగా రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం మహేష్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే యువతకు స్పోర్ట్స్ క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు కరుణవత్తుల చందు, గాజుల వేణు, దయ్యాల నారాయణ, శ్యాంసుందర్, అంబటి శ్రీనివాస్, ఉదయ్, దయ్యాల



శ్రీనివాస్, సింగారపు గంగరాజం, నర్సయ్య, ఆరిపెల్లి రవి, అక్కెనపల్లి దేవయ్య, చెప్యాల సంజీవ్, గణేష్, అనిల్, సింగారపు గణేష్, నవీన్, కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త

సిపి ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్‌లేని ఆరు వాహనాలను సీజ్ చేసినట్లు నర్సంపేట టౌన్ సిఐ పులి రమేష్‌గౌడ్ తెలిపారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు నెక్కొండ రోడ్డు ప్రధాన కూడలిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సీఐ పులి రమేష్‌గౌడ్



వేహికల్ చెకింగ్‌లో పత్రాలు లేని వాహనాలపై 35 కేసులు ఆరు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడుపాలని ఎవరైనా చట్టవ్యతిరేకంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బొజ్జ రవీందర్, ఎస్ఐ సురేష్, సిబ్బంది రాజు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుంది

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 20:

కూడు గూడు లేని నిరుపేద కుటుంబాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూర్‌లో సిపిఐ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 98సంవత్సరాలుగా భూస్వాములు జమిందారులు జాగీరు దారులు నిజాం ప్రభుత్వాన్ని గడగడ లాడించి దున్నే వాడిది భూమి అని నినాదించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 75 సంవత్సరాలు గడిచినా అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వాలే ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన భాధ్యత ఉందని ముల్కనూర్ లోని ప్రభుత్వ స్థలాలు అదికార పార్టీ నాయకలు ఆక్రమిస్తున్నారి అట్టి స్థలాల్లో పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు రాములు, కర్రె లక్ష్మన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగల రాంచంద్రారెడ్డి, మహిళా సమైక్యా జిల్లా కార్యదర్శి మంచాల రమ, తిరుపతి రెడ్డి, అరూరి రమేశ్, కృష్ణా రెడ్డి, సంజీవ రెడ్డి, సిట్టల కిరణ్, ఉమ, మమత, యాదగిరి బత్తిని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలి

### కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్

ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 20:

వాహన దారులు ప్రయానం చేసే క్రమంలో వాహనాలకు తప్పని సరిగా నెంబర్ ప్లేట్ ఉండేలా చూసుకోవాలని కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి సిఐ శ్రీపివాస్ ఆద్వర్యంలో మండలంలోని పలు కూడల్లలో వాహనాల తనికీల్లో బాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమాన విదించారు. ఈ సంధర్బంగా ఎసిపి మాట్లాడుతూ వాహనాలు నడిపే క్రమంలో వాహనాలకు ఇన్సూరెన్స్, పోల్యూషన్, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి సరైన ధృవ పత్రాలు ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వ కూడదని ఒకవేల మైనర్లు వాలహనాలు నడిపి పట్టుపడితే వాహన యజమానికి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపే క్రమంలో అనుకోకుండా ప్రమాదాలు జరిగితే ఆక్సిడెంట్ ఎవరు చేశారో అర్ధం కాదని అలాంటప్పుడు ప్రమాదంకు గురి అయిన వారికి ఆక్సిడెంట్ చేసిన వారికి ఇరువురికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్, సబ్బంది హెడ్ కానిస్టేబుల్ కుమార స్వామి, రవికుమార్, కానిస్టేబుల్లు వెంకన్న, వలి, సోమేశ్వర్ నాయక్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం చేసిన యువకునిపై కేసు నమోదు

### మామునూర్ ఎసిపి ఎ.నరేష్ కమార్

వరంగల్ క్రైం ప్రభాతార్త జనవరి 20:



ప్రేమ పేరుతో బలవంతంగా తీసు కెల్లి వివాహం చేసుకున్న యువకునిపై కేసు నమోదు చేసినట్లు మామునూర్ ఎసిపి ఎ.నరేష్ కమార్ తెలిపారు. శుక్రవారం స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ బాలాజీ నగర్ కు చెందిన శీలపాక బన్నీ తండ్రి బాబు 19 సంవత్సరాలు అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి బలవంతంగా వివాహం చేసుకున్నాడని బాదితురాలు పిర్యాదు మేరకు ఏనుమాముల ఇన్స్‌పెక్టర్ వి.చేరాలు ఆద్వర్యంలో విచారణ జరిపి నిందితుడిపై అత్యాచార యత్నం, కిడ్నాప్, ఫోక్స్ చట్టం, బాల్యవివాహం నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. అమ్మాయి తల్లి దండ్రులు వారి పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వారి నడవడికలపై ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. స్కూల్లల్లో కళాశాలల్లో యజమాన్యాలతో మాట్లాడుతూ ఆరాలు తీయాలని తమ పిల్లలకోసం సమయాన్ని కెటాచించి వారి హావా భావాలను గమనించాలని అప్పుడే పిల్లల ప్రవర్తన అర్ధం అవుతుందని జరగరాని సంఘటన జరిగాకా భాదలు పడడం తప్పా చేసేది ఏం ఉండదని ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సై పోగుల శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

**-- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్**

మల్యాల, ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మల్యాల మండలం ముత్యంపేట, రాంపూర్ గ్రామాలలో పలు అభివృద్ధికి కార్యక్రమాల ప్రారంభోత్స వంలో పాల్గొన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిధులు అయినా ఖర్చు చేయడానికి వెనకా డడం లేదని, అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్ర మాలలో దేశంలోనే కేసీఆర్ ప్రభుత్వం దూసుకెళ్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండగట్టు దిగువన సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన అనంతరం ముత్యంపూటలో వైకుంఠదామం, ఎస్‌సి కాలనీలో



అంగన్‌వాడీ నూతన భవనంను ఆయన ప్రారంభించారు. రాంపూర్‌లో రెడ్డి సంఘ భవనం, అంబేద్కర్ సంఘ భవనం, సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.

**- సర్పంచును అభినందించిన ఎమ్మెల్యే....**

ముత్యంపేటలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి స్వయాన భూమిని కొనుగోలు చేసి అందివ్వడం ఎమ్మెల్యే రవిశంకర్ సర్పంచును అభి నందించారు. అట్టి రిజిస్ట్రేషన్ పత్రాన్ని మహిళా సంఘం నాయకులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్ర మంలో జడ్‌పిటిసి సభ్యులు రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, రాంపూర్ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగా రెడ్డి, సాగర్ రావు, మధుసూదన్ రావు, కొండగట్టు డైరెక్టర్ సురేందర్, ముత్యంపేట ఉప సర్పంచ్ త్రినాథ్ లు పాల్గొన్నారు.




## మలబార్ చారిటబుల్ ట్రస్ట్ స్కాలర్ షిప్‌లను అందజేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:




మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మలబార్ చారిటబుల్ ట్రస్ట్ వారు విడుదల చేసిన స్కాలర్‌షిప్‌లను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగడానికి క్రమశిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. విద్యార్థులకు మలబార్ ట్రస్ట్ వారు 36 మందికి రూ. 2 లక్షల 96 వేల స్కాలర్ షిప్‌లను అందజేయడం హర్షణీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ శివ, రామకృష్ణతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- ట్రాన్స్‌కో ఏఇ ఏల్పుల శ్రీనివాస్**

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ముత్తారం ట్రాన్స్‌కో ఎఇ ఎల్పుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లక్కారం, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షునికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పూదరి మహేందర్ తండ్రి పూదరి చిన్న లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా శుక్రవారం మండల రైతు బంధు కన్వీనర్ అత్తె చంద్రమౌళి, రైతు బంధు జిల్లా నాయకుడు మైదం వరప్రసాద్ శుక్రవారం మహేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదయ్య, తుమ్మ తిరుపతి, బండారి నరేష్, అనంతుల రజనీకాంత్, మాదాసి శ్రీనివాస్ తదితరులున్నారు.

## మైనారిటీ పాఠశాలలో, కళాశాలలో చేరేందుకు దరఖాస్తు జనవరి 30లోగా సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని మైనారిటీ పాఠశాలల్లో, కళాశాలల్లో చేరేందుకు జనవరి 30లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మేరాజ్ మొహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీ పాఠశాలలు, కళాశాలల్లో 5వ తరగతిలో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్స్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, జిల్లాలోని 3 మైనారిటీ పాఠశాలల్లో, 5వ తరగతిలో మొత్తం సీట్లకు, 6 నుంచి 7 తరగతుల్లో మిగిలిన సీట్లకు, అలాగే 3 కాలేజీలలో ఎలాంటి ఫీజు చెల్లించకుండా ముస్లిం, క్రిస్టియన్లు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్సీలు మాత్రమే ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లో గానీ, టిఎంఆర్ఐఎస్ మోబైల్ యాప్ ద్వారా, ఆఫ్‌లైన్‌లో ఆయా పాఠశాలలు, కళాశాలలు ప్రిన్సిపాల్‌కు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి, పెద్దపల్లి ప్రాంతీయ సమన్వయ అధికారి, ప ఆఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని, ఆఫ్‌లైన్‌లో పెద్దపల్లి గర్ల్స్ స్కూల్‌ను 7331170848, కాలేజీ 9603313883, రామగుండం బాలుర స్కూల్, కాలేజీ 7331170845, మంథని గర్ల్స్ స్కూల్ 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ 8096286629లో దరఖాస్తులు సమర్పించాలని మేరాజ్ మొహమ్మద్ తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**- అడిషనల్ డిఆర్‌డిఓ సునీత**

ముత్తారం, ప్రభాతవార్త.



కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ డిఆర్‌డిఓ సునీత అధికారులకు సూచించారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, మండల క్యాంప్ ఆఫీసర్ కొట్టె కుమార్, మండల వైద్యాధికారి అమరేందర్‌తోపాటు పంచాయతీ కార్యదర్శి కుమార్, ఎపిఎం పద్మ, హెల్త్ సూపర్ వైజర్ మిట్ట శ్రీనివాస్ తదితరులున్నారు.

## మూడు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలుపుదల

**- మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ కె.పూర్ణ చందర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మరమ్మత్తుల కారణంగా జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాను మూడు రోజుల పాటు నిలుపుదల చేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ కె.పూర్ణ చందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముర్మూర్ వద్ద ఉన్న 160 ఎంఎల్‌డి నీటి వృద్ధి కేంద్రం వద్ద నిర్వహణ పనులు చేపడుతున్నందున జనవరి 22 నుంచి 24 వరకు మూడు రోజుల పాటు మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలోన జనావాసాలకు, అలాగే రామగుండం, మంథని, సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపాలిటీలోని ప్రజలకు తాగునీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు, ప్రజలు దీన్ని గమనించాలని, సహకరించాలని ఆయన కోరారు.

## ఎసిడి ఛార్జీల పేరుతో నిలువుదోపిడీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎసిడి ఛార్జీల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణా రావు అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, అదనంగా వసూలు చేస్తున్న ఎసిడి ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఎన్‌పిడిసిఎల్ ఎస్‌ఈకి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులపై ఎసిడి పేరిట ప్రతి నెల 12 నెలలకు ఒకసారి బిల్లు మొత్తాన్ని లెక్కించి అదనంగా 3 నెలలకు సమానంగా డబ్బు వసూలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే ఇంటి కరెంట్ బిల్లు అడ్డగోలుగా పెంచిన ప్రభుత్వం మళ్లీ ఎసిడి పేరిట వసూలు చేయడం, రెండు చేతుల వినియోగదారులను పీడించడమే అవుతుందని అన్నారు. ఎసిడి ఛార్జీలను రద్దు చేసేంత వరకు పోరాటంచేస్తామని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శిగా తోట సతీష్

చిగురుమామిడి, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన తోట సతీష్‌ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం శుక్రవారం రోజున నియామకపు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. వీరు మాట్లాడుతూ సంఘ



బలోపేతానికి, జాతి ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన సతీష్‌ను కోరారు. తనపై నమ్మకం ఉంచి, తన నియాకంనకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, గుర్రాల మల్లేశం, గీకురు రవీందర్, ముదిరాజ్ సంఘ నాయకులకు తోట సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు పోలు లక్ష్మన్, గంగాధర కనుకయ్య, పులి నర్సయ్య, బండారి రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# నేడే నాగోబా దేవత మహాపూజ

## వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

దేశంలోనే అతిపెద్ద గిరిజన రెండవ జాతరగా పేరు పొందిన కేస్లాపూర్ నాగోబా జాతర ప్రతి ఏటా నిర్వహించే జాతర ఈ ఏటా కూడా ఒక ప్రత్యేకం కానుంది. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా దేవత కోసం పవిత్రమైన గంగాజలంతో అభిషేకం నిమిత్తం మెస్రం వంశీయులంత కలిసి పాదయాత్ర ద్వారా కేస్లాపూర్ నుంచి పవిత్రమైన గంగాజలం సేకరణ కోసం హస్తిన మడుగు దగ్గర గోదావరిలో పవిత్రమైన గంగాజలంను సంప్రదాయకంగా పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి గంగా జలని సేకరించారు. ఈనెల 17న రోజుల పాటు కొనసాగిన పాదయాత్ర పవిత్రమైన గంగా జలంతో తిరిగి ప్రయాణంలో భాగంగా ఇంద్రవెల్లి మండలంలోని ఇంద్రదేవి వద్ద చేరుకొని ఒక రోజు అక్కడే బస చేశారు. సేకరించిన పవిత్రమైన జలంను చెట్టు పైన జాగ్రత్తగా భద్రపరుస్తారు. అనంతరం ఇంద్రదేవికి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. మరుసటి రోజు కేస్లాపూర్‌లోని మర్రి చెట్టు వద్ద చేరుకొని అక్కడే రెండు రోజులు బస చేశారు. సేకరించిన పవి త్రమైన జలం ను మోదుగ చెట్టు పైన మూడు రోజు ల పాటు జాగ్రత్తగా భద్ర పరుస్తారు.





వివిధ రాష్ట్రా గ్రామాల నుంచి 22 మెస్రం వంశీయులంత ఒక చోట చేరుకొని సమావేశమై తుం (కర్మకాండలు)కు సంబంధించి కార్యక్రమాలు సంప్ర దాయ బద్ధంగా నిర్వహించారు. నేడు సమీపంలో ఉన్న నాగోబా ఆల యానికి చేరు కుంటారు.

### నేడు అర్ధ రాత్రి నాగోబా ప్రత్యేక మహాపూజ

పుష్య మాసం అమవాస్య రోజున నాగోబా దేవతకి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ, సేకరించిన అతి పవిత్రమైన జలంతో నాగదేవతను అభిషేకం చేసి సంప్రదాయకంగా డోలు సన్నాయి. తుడం కలికొం వాయిస్తూ ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తారు. మెస్రం వంశీయులకు సంబంధించి కొత్తగా పెళ్లైన కొడలకు (బెటింగ్) కార్యక్రమాలు నిర్వహిస్తారు. మెస్రం వంశీయుల చందాలతో ఆలయ నిర్మాణందేశంలోనే అతి పెద్ద రెండవ గిరిజన జాతరగా పేరుపొందిన కేస్లాపూర్ నాగోబా జాతర. ఆలయ నిర్మాణం కోసం మెస్రం వంశీయులంతా చేయి చేయి కలిపి చందా రూపంలో ప్రతి కుటుంబం నుంచి రూ.5వేల చొప్పున జమ చేసి ఏకంగా ఐదు కోట్లతో ఆంధ్ర నుంచి ప్రత్యేకంగా తెచ్చిన రాయితో నాగోబా ఆలయం నిర్మించారు.

---

## సంజయ్ చికిత్సకు ఆర్థిక సాయం అందించిన బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గుడిహత్నూర్ మండల కేంద్రానికి చెందిన కుమ్రే తుకారాం కుమారుడు సంజయ్‌కు ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరగడంతో గాయాలపాలయ్యారు. కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స కోసం నాగ్‌పూర్ ఆస్పత్రికి తీసుకు పోయారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి వారి ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని సంజయ్ చికిత్స కోసం తక్షణ ఆర్థిక సాయం చేశారు. బలరాంతో పాటు పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, బీజేపీ మండల ఉపాధ్యక్షులు తరుణ్, బీజేవైఎం మండల అధ్యక్షులు నితీష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఆకాష్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు తహెర్‌ఖాన్, సతీష్, బాలాజీ, విఠల్ పాల్గొన్నారు. అలాగే వడ్డాడి గ్రామంలో నిర్వహించిన సద్గురు బ్రహ్మలీన్ సంత్ శ్రీ బాజీరావ్ మహారాజ్ బావ్య జ్ఞానేశ్వరి పారాయణ సప్తా ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు మహేందర్, బీజేపీ మండల సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కృష్ణ, ప్రసాద్, సాయి పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

రైతులు సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని ఎంపీపీ పంద్ర జైవంతరావు (పీజేఆర్)అన్నారు. శుక్రవారం మండలంలోని ఘన్‌పూర్ గ్రామ పంచాయతీలో ఓ రైతు పొలాన్ని సందర్శించి, సేంద్రియ ఎరువుల తయారీ విధానంను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారాన్ని పెంచడానికి వాడకాన్ని తగ్గించి, సాంప్రదాయబద్ధంగా తరతరాలుగా వస్తున్న సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్న రైతుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యాదవ సంఘం అభివృద్ధికి కృషి

-డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్రా నవీన్‌యాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో యాదవ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్రా నవీన్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని సుంకిడి గ్రామంలో గల శ్రీకృష్ణ మందిరంలో యాదవ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలన్నారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేసానన్నారు. గ్రామాల్లో గల సంఘ సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కావటి రమేశ్‌యాదవ్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికాంత్ యాదవ్, సర్పంచ్ గెల్ల మహేందర్ యాదవ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకల సదాశివ్‌యాదవ్, కల్లూరి మల్లయ్య, సంఘం నాయకులు పోచన్న, దాడి మహేశ్‌యాదవ్, విలాస్ యాదవ్, శ్రీనివాస్, వెంకటి, సంతోష్, జక్కుల రవీందర్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని నారాయణపూర్ గౌలిగూడ గ్రామాలలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల తనిఖీ చేశారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ప్రతి రోజు అంగన్‌వాడీకు వచ్చి భోజనం చేయాలని వివరించారు. అంతేకాకుండా ఇంటింటికీ గృహ దర్శనాల ద్వారా వివిధ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అంతేకాకుండా పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. పిల్లలకు గానీ బాలింతలకు గానీ గర్భిణులకు సరైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కాకుండా మెనూ ప్రకారం పిల్లలకు గాని గర్భిణీలకు గాని బాలింతలకు గానీ పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.

---

ఆదిలాబాద్ వార్త

## ఉపాధ్యాయులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థికి చదవడం రాయడం నేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గెజిటెడ్ నెంబర్ వన్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిఒ భోదనపాకారణముల మేళా కార్యక్రమాన్ని ఆదిలాబాద్ శాసన సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధన అంశాలు వివరించాలని పట్టణ శక్తిని పెంపొందించేలా పాటల ద్వారా వివరించాలన్నారు.. ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ విద్యార్థుల తొలిమెట్టు కార్యక్రమం కింద అర్ధవంతమైన తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు నేర్చుకున్న ప్రతి పాఠాలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డీఈఓ ప్రణీత, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్లు శ్రీనివాస్, సతీష్, అశోక్ స్వామి, బేత లతిత, మీరాలో ఉన్నారు.

## ఎమ్మెల్యే జోగురామన్న పై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి

- మాజీ ఎంపీపీ కనక తుకారాం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



బీజేపీ నాయకులు చిల్లర రాజకీయాలను మానుకోవాలని మాజీ ఎంపీపీ కనక తుకారాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డోంగ్రే మారుతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ కనక తుకారాం మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్నపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. జోగు రామన్నను విమర్శించే స్థాయి బీజేపీ నాయకులకు లేదని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అంజద్, ఎంపీటీసీ కోవా రాజేశ్వర్, మండల కో ఆర్డినేటర్ షేక్ సూఫీయాన్, నాగోబా ఆలయ చైర్మన్ మెస్రం తుకారాం, మండల ప్రధాన కార్యదర్శి కనక హనుమంతు, మాజీ సర్పంచ్ కోరేంగా సుంకటరావు, నాయకులు దేవుపూజే మారుతి పాల్గొన్నారు.

## 22న నాగోబా జాతరకు కేంద్ర మంత్రి రాక

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

కేస్లాపూర్ నాగోబా జాతర ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ రెండవ జాతరగా పేరు పొందింది. ఈజాతరకు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా 22వ తేదీన రానున్నట్లు జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప తెలిపారు. ఈకార్యక్రమానికి మెస్రం వంశీయులు, ఆదివాసులుఅధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ దీపక్‌సింగ్ షెకావత్, ఎంపీటీసీ పడవాల్ విజయ్‌సింగ్, మండల ఉపాధ్యక్షుడు రాథోడ్ భీంరావు , చరక్ సుదీర్, ముండే రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పురోభివృద్ధికి యువ ఉద్యోగులు కృషి చేయాలి

- రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి
- శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి
- 39 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేత

నస్పూర్, ప్రభాతవార్త:

కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి సంస్థలో విధుల్లో చేరుతున్న యువత సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం జియం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 39 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను జీఎం అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశానికి తలమానికమని అన్నారు. సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని, సంస్థలో కొత్తగా విధుల్లో చేరుతున్న యువత సర్ఫేస్‌లో లైట్ జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా, గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణిలో రెండవ తరానికి ఉద్యోగాలు రావడం సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాదించడానికి కృషి చేయాలన్నారు. వృత్తిలో నైపుణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకోని సింగరేణిని ప్రమాద రహితంగా ఉంచాలని కోరారు. ఇప్పటి వరకు శ్రీరాంపూర్ ఏరియాలో 3102 కారుణ్య నియామక పత్రాలు, సింగరేణి వ్యాప్తంగా 10558 కారుణ్య నియామక పత్రాలు



జారీ చేసినట్లు జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డిజియం(పర్సనల్)పి.అరవింద రావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, సీనియర్ పిఓపి.కాంతా రావు, డిప్యూటి సూపరింటెండెంట్ మాటేటి వెంకట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో మేలు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో మేలని కాగజ్‌నగర్ ఏడీఏ మనోహర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగరన మండలంలోని బోడెపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మనోహర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చిరుధాన్యాల ప్రాధాన్యత పెరుగుతుందని, రైతులు తనకున్న భూమిలో కొంతమేర చిరుధాన్యాలు సాగుచేయాలని, చిరుధాన్యాల వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. చిరుధాన్యాలతో అనేక ఉపయోగాలు ఉన్నాయని అధిక బరువు, రక్తహీనత, షుగర్ వ్యాధితో పాటు అనేక రోగాల బారి నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం ఏఓ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు చిరుధాన్యాలు పండించడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరగడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, రైతులు చిరుధాన్యాలపై పంటలపై దృష్టిసారించాలని అన్నారు. ఏఈఓ యువరాణి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ప్రభుత్వం అందించే పథకాలను రైతులంరదూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, ఎంపిటిసి సభ్యులు శ్యాంరావు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులనుఇబ్బందులు పెట్టోద్దు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు

జైనూర్,ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులను శాఖ అధికారులు ఇబ్బందులు పెట్టోద్దని, పదేపదే సమస్య విన్నవిస్తున్న సమస్య పరిష్కరించకపోవడం సరికాదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున విద్యుత్ వినియోదదారులు వచ్చి అధికారుల పనితీరుపై ఆందోళన వ్యక్తం చేస్తు అధికారులను నిలదీయగా సమస్య తెలుసుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అక్కడికి చేరుకుని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒకేనెల బిల్లు బకాయి ఉన్న వారి విద్యుత్ కనెక్షన్‌లు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు చెప్పడంతో ప్రజలను శాంతింపచేశారు. ఈ సందర్భంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, ఎంఎ అఆజాద్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అసద్ అలి, సర్పంచ్ పార్వతి లక్ష్మణ్, నాయకులు అజ్జులాల, అహ్మద్‌ఖాన్, విద్యుత్ వినియోదారులు ఉన్నారు.



## బస్తీ దవాఖానాతో ప్రజలకు అందుబాటులోకి వైద్యం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



బస్తీ దవాఖానాతో ప్రజలకు అందుబాటులోకి వైద్యం రానుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బస్తీ దవాఖానా వల్ల వైద్యం మరింత అందుబాటులో రానుందన్నారు. పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో ప్రభుతుత్వం వీటిని ప్రారంభించినట్లు వివరించారు. జిల్లా ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం టీఆర్‌నగర్‌లో నిర్మాణం పూర్తి అయిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అబిన్‌అహ్మద్, డిప్యూటి వైద్యాధికారి సుధాకర్ నాయక్, వైద్యులు సత్యనారాయణ, సంబంధితశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు షీటీంపై అవగాహన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కుమ్రం భీం జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్)అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం సేవల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిహించినట్లు తెలిపారు. మహిళలకు షీటీం పనితీరు, మహిళల అక్రమ రవాణా, హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేదింపులు లింగ సమానత్వం, తదితర వాటి గురించి మహిళలకు అవగాహన కల్పించారు. షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుళ్ల రమా, సునిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## రేపు ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం, సమీక్షా సమావేశంను 22వ తేది ఆదివారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని జిజెసి ఖానాపూర్ ఇంటర్ 1978-2023 నాలుగున్నర దశాబ్దాల ఆత్మీయ సమ్మేళనం కమిటి కన్వీనర్ వాల్గోట్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో 1978 నుంచి 2022 వరకు ఇంటర్మీడియట్ చదివిన వారు ఈ సమావేశంకు వచ్చి తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాలని వాల్గోట్ కిషన్ పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యవర్గ సభ్యులు భూమేశ్వర్, నరేంధర్, రాజశేఖర్, కన్నయ్య, రవీంధర్, గంగాదర్, వెంకట్‌రాములు, శంకర్, నర్సయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు.

## బెల్లంపల్లి శాంతిఖని గనిలో టిబిజికెఎస్ గేట్ మీటింగ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త:




బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఆవరణలో గని ఫిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం రోజున శాంతిఖని గని టీబీజీకేఎస్ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్‌లు హాజరై మాట్లాడారు. శాంతిఖని గని పరిరక్షణకు తమ సంఘం ఎంతో చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. షార్ట్ వాల్ టెక్నాలజీతో బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న ఈ గనిలో సింగరేణి ఆధ్వర్యంలోనే ఎస్‌డిఎల్ యంత్రాలను నడిపించాలని కోరారు. మందమర్రి ఏరియాలో మూతపడుతున్న కేకే-1, ఆర్కే-1 గనుల కార్మికులను శాంతిఖని గనికి బదిలీ చేసి గని మనుగడకు సింగరేణి యాజమాన్యం పాటుపడాలని తెలిపారు. భూగర్భగనిలో ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందితే కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించే విధంగా కోల్ ఇండియా యాజమాన్యంతో ఒప్పందం చేసుకోవాలని జాతీయ జాతీయ సంఘాలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కమిటీ సభ్యులు రాజశేఖర్, ఏరియా నాయకులు రాజనాల రమేష్, సిహెచ్.వెంకటరమణ, నాయకులు సిద్దంశెట్టి సాజన్, చిలుక రాజనర్సు, సూరం మల్లేష్, ప్రేమ్ కుమార్, దాడి రమేష్, మీసా అంజయ్య, కొట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లలోని హద్దు రాళ్లు తొలగింపు

నస్పూర్, ప్రభాతవార్త:

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అక్రమ వెంచర్లలోని హద్దు రాళ్లను శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ అక్రమ వెంచర్లలోని ప్లాట్స్ ఎవరూ ఖరీదు చేయకూడదని, అట్టి ప్లాట్స్‌కు గృహ అనుమతులు లభించవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఎస్ సతీష్, బిల్ కలెక్టర్ సురేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త

# అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:**

ఓటు హక్కు సక్రమంగా వినియోగించడం ద్వారా సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకొని దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించవచ్చని అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా, పారదర్శకంగా వినియోగించు కోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో జాతీయ ఓటరు దినోత్సవం, పి.ఎస్.ఈ. ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐ.డి.తో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాల్లో రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పి.ఎస్.ఈ ఎంట్రీలు 100శాతం క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని ప్రతి జిల్లాలో ఎన్నికల కమీషన్స్ జారీ చేయబడిన మైక్ర ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని 80సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్లను, నూతన ఓటర్లను సన్మానించాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ అందించే ఓటరు పాటను స్థానిక కేబుల్ ఛానళ్లలో, సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని ఈ సంవత్సరం ఓటరు దినోత్సవం యొక్క థీమ్ అయిన నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ ప్రకారం ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో ఓటరు దినోత్సవం వేడుకలను నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 35వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12 లక్షల పి.ఎస్.ఈ ఎంట్రీలను



బూత్ స్థాయి అధికారులు రాబోయే 15 రోజుల్లో 100 శాతం క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఆ దిశగా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా ఓటు నమోదు చేసిన అభ్యర్థులకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు చేరే విధంగా జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటు హక్కు పై విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు జిల్లా నియోజకవర్గ, పోలింగ్ కేంద్రాల వారిగా నిర్వహించే ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దేశ భావిష్యత్ యువతరానిదే ఎన్నికలలో నిర్భయంగా, పారదర్శకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు ద్వారా యువత తమ అలోచనత్మక నిర్ణయాన్ని తెలియజేయవచ్చని తెలిపారు. ప్రజలు, యువత ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు విలువను తెసుకోవాలని తెలిపారు. 18 సం॥లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఫారం-6 ద్వారా నూతన ఓటు నమోదు చేసుకోవచ్చని, 17 సం॥లు ఉన్న వారు అయితే తమ వివరాలను ముందుగానే ఎన్రోల్ చేసుకోవచ్చని తెలిపారు. ఫారం -6బి ద్వారా ఓటరు కార్డు కలిగిన వారు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. నూతన ఓటు నమోదు, ఆధార్ అనుసంధానం కొరకు జిల్లా ఎన్నిక అధికారి, ఎన్నికల రిటర్నింగ్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బూత్ స్థాయి అధికారుల వద్ద సంప్రదించలని, ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లో ఓటర్ హెల్ప్ ఆప్ ద్వారా చేసుకోవచ్చని, వివరాలను టోల్‌ఫ్రీ నెంబర్ 1950లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు, ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామల దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సహజ సంపద సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:**

అడవులు, సరస్సులు, నదులు, సహజ సంపద, పచ్చదనంతో కూడిన పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జంతు హింస నివారణ సంఘం వారురూపొందించిన కరపత్రాలను జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు రమేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో మానవాళితో పాటు అడవులు, సరస్సులు, నదులు, పర్యావరణం, వన్యప్రాణులు, జీవజాలం సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పర్యావరణ, వన్యప్రాణి, జంతుహింస నివారణ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జంతువులు, పక్షులు, జలచరాలకు హాని కలిగించరాదని జంతువుల సంరక్షణ కొరకు భారత ప్రభుత్వం జాతీయ జంతు సంక్షేమ మండలిని స్థాపించడం జరిగిందని ఈ మండలి నిబంధనల మేరకు ఎవరైనా జంతు హింసకు పాల్పడినా వాటి ఆవాసాలను ధ్వంసం చేసినా శిక్షార్హులు అవుతారని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో సంచరించే జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలని, పెంపుడు జంతువులకు సమయానుసారంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పశువులు,




జంతువులు, పక్షుల రవాణా సమయంలో జంతు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దివాకర్ రావు

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త:**

పట్టణంలోని విశ్రాంతి భవనంలో మండలంలోని లబ్ధిదారులకు శుక్రవారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సేవ చేసే మన సీఎం కేసిఆర్ ప్రతి ఒక్కరు ఋణపడి ఉండాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అనంతరం నాయకులతో కలిసి 98 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, మున్సిపల్



చైర్మన్ నలుమాసు కాంతయ్య, జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, ఎంపీపీ మంగ, వైస్ చైర్మన్ పోడేటి

# నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం గోడప్రతుల విడుదల

**మందమర్రి, ప్రభాతవార్త:**

తెలంగాణ నేతకాని మహార్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీన ఆదివారం రోజున ఉదయం 10గంటలకు లక్ష్మీ నరసింహా గార్డెన్స్, ఎన్టీపీసీ రామగుండంలో నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ గోడ ప్రతులను సంఘ నాయకులు మందమర్రి బురదగూడెంలో విడుదల చేశారు. తదుపరి సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్, రిటైర్ ప్రొఫెసర్ జాడి ముసలయ్య, రవి ప్రసాద్ హాజరు కానున్నారని తెలిపారు.



# కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**నస్పూర్, ప్రభాతవార్త:**



నస్పూర్ పట్టణంలోని మనోరంజన్ సముదాయ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని గురువారం మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కంటి పరీక్షల తీరును పరిశీలించడంతో పాటు పరీక్షల అనంతరం ఇస్తున్న కంటి అద్దాల వివరాలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం కంటి వెలుగు కేంద్రానికి వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని నస్పూర్ మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ నస్పూర్ మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేష్, వార్డు అధికారి బి.లింగయ్య, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**నస్పూర్, ప్రభాతవార్త:**




ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్న సిసిసి సింగరేణి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమన్వయకర్తలు కె. వాణిశ్రీ, సి. రాజారెడ్డి అన్నారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ మహా సమ్మేళనం మహా ప్రయోజనకరమని, ఒక మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు. సింగరేణి పాఠశాలలో విద్యను అభ్యసించిన సుమారు నాలుగు వేల మంది పూర్వ విద్యార్థులు రెండు వందల మంది పైచిలుకు బోధన, బోధనేతర సిబ్బందితో పాటు సింగరేణి పాఠశాలను నిర్వహించిన సంస్థ ప్రతినిధులు ఈ మహా సమ్మేళనంలో పాల్గొననున్నట్లు తెలిపారు.సిసిసి సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థులు ఒక సంఘంగా ఏర్పడి పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న మెరిట్ విద్యార్థులు, బాహ్య సమాజానికి ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన ఛారిటబుల్ ట్రస్ట్, సింగరేణి సంస్థ ఘనత, సింగరేణి పాఠశాల చరిత్ర, పూర్వ విద్యార్థుల పూర్తి సమాచారం, మహా సమ్మేళన నిర్వహణ ఆర్థిక సహకారవేత్తల వివరాలతో కూడిన సావనీర్ పుస్తకాన్ని స్థానిక జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి చేతుల మీదుగా మహా సమ్మేళనం రోజున ఆవిష్కరించినట్లు సమన్వయకర్తలు తెలిపారు. మహా సమ్మేళనంలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహా సమ్మేళనం నిర్వహణ కమిటీ సమన్వయకర్తలు, కోర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 96 దేశీదారు మద్యం పట్టివేత

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

భైంసా పట్టణంలోని పాండ్రి గల్లిలో ఎండి అమీర్, ఎండి ముజమ్మీల్ ఇండ్లలో శుక్రవారం దేశీదారు మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీజ్ నజీర్ హుస్సేన్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు సదరు వ్యక్తుల ఇండ్ల సమీపంలో మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 96 బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమ మద్యం విక్రయిస్తే విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందులో ఎస్సైలు రమేష్, ప్రణీత్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**- కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

ముధోల్, ప్రభాతవార్త :

ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ సమాచారశాఖ కమీషనర్ అరవింద్ కుమార్, ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని శ్రీ పశుపతినాథ్ శివాలయం ఆవరణలోని మండపంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిభిరాన్ని పరిశీలించారు. కంటి పరీక్షలకు రొకు వచ్చే ప్రజల వివరాల నమోదు, కంటి పరీక్షలు, వారికి అద్దాల పంపిణీ విధానంపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైనవారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలని, అలాగే పలు కంటి సమస్యలు ఉన్నవారికి శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం చీఫ్ సెక్రటరీకి, జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీకి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌కాన్, మాజీ పీఎసిఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డిలు శాలువతో ఘనంగా సన్మానించారు. కంటి వెలుగు శిభిరంలో ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు స్పందించిన చీఫ్ సెక్రటరీ ముధోల్ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటి కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఇద్రిస్, కంటి వెలుగు క్వాలిటీ మేనేజర్ డాక్టర్ సురేష్, కంటి వెలుగు ప్రత్యేకాధికారి డాక్టర్ శ్రీనివాస్, ముధోల్ కంటి వెలుగు ప్రతప్యేక అధికారిణి డి.సౌజన్య, తహసిల్దార్ శ్యాంసుందర్, ఎంపిడివో సురేష్ బాబు, ఏపిఎం అశోక్, స్థానిక సర్పంచ్ వెంకటా పూర్ రాజేంధర్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సబ్యుడు ఖాలిద్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీ ఈవో పవన్‌కుమార్, ఐకెపి సిసిలు, వివోఏలు, ఏఎన్ఎంఉలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# స్వప్న ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లు


**- 10 కిలోల కంతి, కిలోన్నర థైరాయిడ్‌ల తొలగింపు**
**- హైదరాబాద్ స్థాయి శస్త్ర చికిత్సలు**

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాగా ఏర్పడిన తర్వాత నిర్మల్ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ తరహాలో వైద్యసేవలను నిర్మల్ పట్టణం డాక్టర్స్ లేన్‌లోని స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో ఇటీవల అరుదైన ఆపరేషన్లను చేశారు. తాజాగా రెండు భారీ శస్త్ర చికిత్సలను చేయడం గమనార్హం. వీటికి సంబంధించిన వివరాలను స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు నాళం శశికాంత్ తెలిపారు.

**రైతు కడుపులో నుంచి 10 కిలోల కంతి తొలగింపు..**

కుంటాల మండలానికి చెందిన 75 ఏళ్ల వయస్సున్న ఓ రైతు గత కొన్నేళ్లుగా కడుపుతో కంతి (రెట్రోపెరిటోనియల్ ట్యూమర్)తో బాధపడుతున్నాడు. మహారాష్ట్రలోని నాందేడ్‌తో పాటు నిజామాబాద్, హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్నాడు. అయినప్పటికీ తగ్గకపోవడంతో రోజు రోజుకు మరింత పెరగడంతో చివరకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ



ఆసుపత్రిలోవైద్యులు నాళం శశికాంత్, డాక్టర్ గిరీష్, డాక్టర్ శ్రావణ్‌ల బృంధం ఆయనకు ఆపరేషన్ చేశారు. రికార్డుస్థాయిలో ఆ రైతు కడుపులో నుంచి 10 కిలోల కంతిని బయటకు తీశారు. ఈ స్థాయిలో కంతి పెరగడం, ఆపరేషన్ చేయడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఇది ప్రథమం. ప్రస్తుతం సదరు రైతు ఆరోగ్యంగా ఉన్నాడు.

**మహిళకు కిలోన్నర థైరాయిడ్ తొలగింపు....**

సాధారణంగా థైరాయిడ్ ఉంటేనే ఇబ్బంది పడుతుంటారు. కాని ఓ మహిళ కుభీర్ మండలానికి చెందిన 60 ఏళ్ల వృద్ధురాలికి కిలోన్నర వరకు పెరిగింది. ఆమె కూడా మహారాష్ట్ర, హైదరాబాద్ వరకు వెళ్లి చికిత్సలు చేసుకున్నప్పటికీ పరిస్థితి మారలేకపోయింది. చివరకు నిర్మల్ పట్టణంలోని స్వప్న ఆసుపత్రిలో వైద్యులు చికిత్స చేసి భారీగా పెరిగిన థైరాయిడ్ గడ్డను తొలగించారు. ప్రస్తుతం సదరు వృద్ధురాలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హైదరాబాద్ లాంటి అరుదైన ఆపరేషన్లతో పాటు ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలను తమ స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందిస్తున్నామని డాక్టర్ నాళం శశికాంత్ తెలిపారు.

# బాసర ట్రిపుల్ ఐటీ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం

ముధోల్(బాసర), ప్రభాతవార్త :

రాజీవ్‌గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర క్యాంపస్ ప్రాంగణంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. గతనెలలో 10వ తేదిన ట్రిపుల్ ఐటీని సందర్శించిన మంత్రులు కేటీఆర్, మంత్రి అల్లోల, సబితా ఇంద్రారెడ్డిల సూచన మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ట్రిపుల్ ఐటీ వైస్ ఛాన్స్‌లర్ వెంకటరమణ సమక్షంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, మున్సిపల్ అధికారులు సమావేశంలో పాల్గొని జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. వైస్ ఛాన్స్‌లర్ వెంకటరమణ మాట్లాడుతూ క్యాంపస్‌లో సుమారు 75 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న సుందరీకరణ పనుల గురించి పలు సూచనలు, మార్పులు, చేర్పుల గురించి అధికారులకు వివరించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే స్పషల్ చీఫ్ సెక్రటరీ కూడా సూచనలు చేశారు. ప్రధానంగా రోడ్డుకు ఇరువైపుల వీధి లైట్లు అమర్చడం, ఈకో పార్కు సంభంధించిన పనులను, మొక్కలు నాటుట, ఏరకమైన మొక్కలు పెంచుతున్నారని, తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాద్‌ను సందర్శించి నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించి పరిశోధించి అనుభవాన్ని పొందాలని సూచించారు. ప్రాజెక్టు పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. త్వరలో పనులపై సమీక్ష సమావేశం జరుగుతుందని వీసీ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్, ఎమ్మార్వో, మండల రెవెన్యూ సిబ్బంది, ఆర్జీయూకేటీ అధికారులు, డిపిఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారానికి డా.దామెర రాములు ఎంపిక

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

గిడుగు రామమూర్తి 83వ వర్ధంతి సందర్భంగా అందజేసే జాతీయ పురస్కారానికి నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవులు,డాక్టర్ దామెర రాములు ఎంపికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో కవిత్వంలో వైద్యులు దామెర రాములు, సాహితీ సేవలో డాక్టర్ అప్పాల చక్రధారి గిడుగు జీవన సాఫల్య జాతీయ పుంస్కారాలు అందుకో నున్నారు. జాతీయ పురస్కారానికి ఎంపిక కావ డం పట్ల పలువురు కవులు, సాహి తీ వేత్తలు అభినం ది స్తూ శుభా కాం క్షలు తెలి పారు.



# నిర్మల్ వార్త

# నిరుపేదలకు అండగా సిఎం సహాయనిధి

**- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

ముధోల్, ప్రభాతవార్త :

నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందని, పేద, మద్యతరగతి వారు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నారని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేలాది మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని ఆయన అన్నారు. వేలాది కుటుంబాలకు బీఆర్ఎస్ సర్కారు భరోసాను కల్పించిందన్నారు. సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నవారందరికీ సీఎం సహాయనిధిని ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్నారని తెలిపారు. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు వేలమంది పెట్టుకుంటే అందులో ఏ ఒక్కరికి మాత్రమే వచ్చేవని అన్నారు. కానీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ సర్కారు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, పీఎసిఎస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు సురేంధర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలీద్, ఎ.శ్రీనివాస్‌గౌడ్, సంజయ్ మూతపవార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్ ముందు బీజేవైఎం నాయకుల ధర్నా, రాస్తారోకో

నిర్మల్, ప్రభాతవార్త :

విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి వెంటనే విడుదల చేయాలని శుక్రవారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బీజేవైఎం నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 18 లక్షలకు పైగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయక తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే అందజేయాలన్నారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. పోలీసులు అక్కడికి చేరుకుని బీజేవైఎం నాయకులను అక్కడి నుంచి పంపించివేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్, ఉపాధ్యక్షులు గిల్లి విజయ్, జిల్లా కార్యదర్శి ఆకుల కార్తీక్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పొలాస భరత్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, కార్యదర్శి ఇందూరి మహేంద్రనాథ్, చిన్నోళ్ల ప్రశాంత్, కొట్ల రాజేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, శివనందు, ఉపాధ్యక్షుడు శివచారి, సృజన్, శ్యామ్, సూర్య,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ద్వారా నిరుపేదలకు అందుతున్న సేవలు అభినందనీయమని గెజిటెడ్ అధికారుల సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఒ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన లయన్స్‌క్లబ్ జిల్లా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సామాజిక సేవా బాధ్యతలో భాగంగా లయన్స్‌క్లబ్ నిరుపేదలకు వివిధ సందర్భాలలో అనేక సేవలు అందిస్తుందని అన్నారు.



# అంధత్వరహిత తెలంగాణాగా తీర్చిదిద్దేందుకు కంటి వెలుగు కార్యక్రమం



- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అంధత్వరహిత తెలంగాణాను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలు క్యాంపును సందర్శించారు. ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి, ఎంతమందికి ఇప్పటి వరకు స్క్రీనింగ్ చేశారు, ఎంతమందికి రీడింగ్ అద్దాలను అందజేశారనే వివరాలను ఆరా తీశారు. తొలిరోజు 97 మందిని స్క్రీనింగ్ చేశామని, అందులో 30 మందికి రీడింగ్ అద్దాలు ఇచ్చామని కలెక్టర్‌కు వివరించారు. మరో 40 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇవ్వడానికి రిజిష్టర్ చేసుకున్నామని తెలిపారు. 10 రోజుల పాటు హన్మాజీపేట గ్రామంలో కంటి వెలుగు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. క్యాంపు ఆవశ్యకత గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని, ఎక్కువ సంఖ్యలో క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి**

హన్మాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిలో వేగం పెంచి సాధ్యమైనంత త్వరగా డైనింగ్ హాల్ అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల తరగతి గదిని సందర్శించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల భవనానికి పెయింటింగ్ వేయించాలని సూచించారు. చివరగా కలెక్టర్ వేములవాడ పట్టణంలోని 10వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంపును పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన వారు కంటి పరీక్షలు చేయించుకునేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పరీక్షల అనంతరం అవసరాన్ని బట్టి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



**వేములవాడ, ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతార్చనలు సదస్యం గావించారు. సాయంత్రం కళ్యాణ మండపంలో స్థానాచార్యులు భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు లింగాకారంలో ప్రమిదలను పేర్చి వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# రక్షణపై సమీక్ష



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రక్షణపై సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం ఎ.మనోహర్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియాలోని అన్ని గనులు, రక్షణ అధికారులు పాల్గొన్నారు. ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (ఎస్ఎంపి) నిర్వహణ, మైన్స్ యాక్ట్ ప్రకారం విధులు నిర్వహించడం తదితర విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించి, ఎస్ఎంపిప్రాముఖ్యత, సింగరేణిలో ప్రమాదాల నివారణకు, అందులో పొందుపరిచిన విధంగా అమలు జరిగేలా చూడాలని జీఎం సూచించారు. సమావేశంలో ఎంవిటిసి మేనేజర్ శ్రీరంగ రెడ్డి, ఓసిపి 3 రక్షణాధికారి భారత్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఏరియాలోని రక్షణాధికారులున్నారు.

# 15 రోజుల్లో పిఎస్ఈ ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్ వంద శాతం పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన ఎన్నికల ప్రధాన అధికారి






**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో రాబోయే 15 రోజుల్లో ఓటర్ల జాబితాలో ఉన్న పిఎస్ఈ ఎంట్రీలు వంద శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో జాతీయ ఓటర్ దినోత్సవం, పిఎస్ఈ ఎంట్రీ ధ్రువీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటరు ఐడితో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి ఈ వీడియో సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో ఓటరు ఆధార్ అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జాతీయ ఓటరు దినోత్సవంను ఘనంగా చేపట్టాలని, నూతన ఓటర్లకు ఓటరు ఐడి కార్డులు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 60శాతం ఆధార్ లింకేజీ పూర్తి అయ్యిందని, రానున్న రోజుల్లో బిఎల్ఓల వారీగా రూట్ మ్యాప్ తయారు చేసి మానిటర్ చేసి పురోగతి సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, సింగరేణి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.నర్సింహమూర్తి, ఎన్నికల డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

# ఎస్సీ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం త్వరితగతిన దరఖాస్తు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఎస్సీ ప్రీ మెట్రిక్ స్కాలర్ సిప్ కోసం త్వరితగతిన దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రీ మెట్రికల్ స్కాలర్ షిప్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు సంబంధించి ప్రీ మెట్రిక్ ఉప కార వేతనాలకు త్వరితగతిన, తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో వెంటనే సమర్పించేందుకు అవసరమైన బ్యాంక్ ఖాతాలు లేవని, విద్యార్థులకు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి, మీ సేవ కేంద్రం వారిని పాఠశాలల వద్ద ఒకసారి అందరి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో త్వరితగతిన సమర్పించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి నాగలేశ్వర్, పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధ వరావు, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, డిఆర్‌డిఓ వి.శ్రీధర్,ఎస్‌డబ్ల్యూఓ విజయపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, ఎంఈవో, హాస్టల్ వెల్ఫేర్ అధికారులున్నారు.



# వార్త క్యాలెండర్ అవిష్కరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే తెలుగు జాతీయ దినపత్రిక వార్త క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేయడంలో వార్త దినపత్రిక కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యూరో రావ లక్ష్మణ్, ఆర్‌సిలు గడ్డం నాగరాజు, రాంప్రసాద్, రిపోర్టర్లు గంప హరికృష్ణ, రవికాంత్, శ్రీనివాస్, శ్రీనివాస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ-ఏఎల్‌పి,ఆర్జీ3 జీయంలు

**రామగిరి, జనవరి20, ప్రభాతవార్త:** జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, అందుకు తగు ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు ఏఎల్‌పి,ఆర్జీ3 జీయంలు ఎన్‌వికె శ్రీనివాస్, తన్నీరు వెంకటేశ్వర రావులు సూచించారు. వివరాల్లోకి వెళ్లితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏఎల్‌పి,ఆర్జీ3 జీయంలు మాట్లాడుతూ 74వ, గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఆయా గనులపై కన్నుల పండుగగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా సెంటినరీకాలనీలోని రాణిరుద్రమ దేవిక్రీడా ప్రాంగణంలో ఉదయం 10గంటలకు నిర్వహించే వేడుకలకు హాజరయ్యే కార్మికులకు, కుటుంబ సభ్యులను అలరించే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ వేడుకలకు కార్మికులు, కుటుంబాల సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ..:** సింగరేణి సంస్థ 2023వ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముద్రించింది. కాగా ఈ నూతన క్యాలెండర్‌ను



ఏఎల్‌పి,ఆర్జీ3 జీయంలు ఎన్‌వికె శ్రీనివాస్, తన్నీరు వెంకటేశ్వర రావులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈనూతన క్యాలెండర్‌ను సంస్థలోని ప్రతి ఉద్యోగికి అందివ్వనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఏరియా ఇంజనీరు ఎలీషా, ఓసిపి1,2 ప్రాజెక్టు అధికారులు ఎన్ రాధకృష్ణ, మచ్చగిరి నరేందర్, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఎస్ఎస్ఓ ఐసుగాల లక్ష్మినారాయణ, వివిధ అధికారులు శ్రీనివాసులు, విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఎర్రన్న, తదితరులున్నారు.